కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 5, మే 2026 16 పేజీలు





# పండ్ల బండే పాడైంది

**గుండెలవిసే విషాదం**

**పండ్ల బండిపై మృతదేహం తరలింపు**

**పేద తల్లిదండ్రుల ఆవేదన**

**వ్యవస్థలోని లోపాలకు నిలువుటద్దం**

కరీంనగర్,ప్రభాతవార్త: కడుపుకోత అంటే ఇదేనేమో... చేతికి అంది వచ్చిన కొడుకు కానరాని లోకాలకు పోతే,కనీసం వాహనం కూడా లేక బండిపై తరలించాల్సిన దుస్థితి రావడం సమాజానికి మాయని మచ్చ.. కరీంనగర్ జిల్లాలో మానవత్వాన్ని మేల్కొలిపేలా 2లో

# హైటెక్ నిఘా హుళక్కేనా..?

2లో

**దుండగుల జాడేది....? నిఘా వైఫల్యమా...!**



కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: నగర నడిబొడ్డున జరిగిన భారీ దోపిడీ ఘటన కరీంనగర్ పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎండగడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యాధునిక సాంకేతికత, వందల కోట్లతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నా, నిందితులు రెక్కీ నిర్వహించి దర్జాగా దోచుకుపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం ఇతర వ్యవహారాలపై చూపుతున్న శ్రద్ధ, నేర నియంత్రణపై చూపడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## ధాన్యం తూకం వేసి వెంటనే తరలించాలి

**వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి**

**రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు**

**జిల్లాలో కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించాలి**

**అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..**

పంట కొనుగోలు పై, అకాల వర్షాల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష 2లో
























# పండ్ల బండే పాడైంది

## గుండెలవిసే విషాదం

## పండ్ల బండిపై మృతదేహం తరలింపు

## పేద తల్లిదండ్రుల ఆవేదన

## వ్యవస్థలోని లోపాలకు నిలువుటద్దం

**కరీంనగర్,ప్రభాతవార్త:** కడుపుకోత అంటే ఇదేనేమో... చేతికి అందివచ్చిన కొడుకు కానరాని లోకాలకు పోతే,కనీసం వాహనం కూడా లేక బండిపై తరలించాల్సిన దుస్థితి రావడం సమాజానికి మాయని మచ్చ.. కరీంనగర్ జిల్లాలో మానవత్వాన్ని మేల్కొలిపేలా ఒక హృదయ విదారక సంఘటన చోటుచేసుకుంది. అప్పటివరకు వారికి జీవనాధారంగా ఉన్న తోపుడు బండే, కన్నకొడుకును కడసారి తీసుకెళ్లేందుకు వాహనంగా మారింది.జిల్లాలోని శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఎల్కపెల్లి వీరయ్య,రుక్కమ్మ దంపతులది నిరుపేద కుటుంబం. వారు తోపుడుబండిపై పండ్లు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు.వారి కుమారుడు యాకూబ్ (35) గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం.ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం యాకూబ్ పరిస్థితి విషమించడంతో, కంగారుపడిన తల్లిదండ్రులు అతడిని వారి రేకుల షెడ్డు వద్దకు చేర్చి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అయితే,విధి వంచించింది. అంబులెన్స్ ఘటనా స్థలానికి చేరుకునే లోపే యాకూబ్ ప్రాణాలు విడిచాడు. నిబంధనల ప్రకారం మరణించిన వ్యక్తిని తరలించలేమని అంబులెన్స్ సిబ్బంది వెనుదిరిగినట్లు సమాచారం..

**జీవనాధారమే చివరి వాహనం:** ప్రైవేట్ వాహనాన్ని మాట్లాడుకునే స్తోమత లేక, అంబులెన్స్ సాయం అందక ఆ వృద్ధ దంపతులు కన్నీరు మున్నీరయ్యారు. చివరకు చేసేది లేక, తాము పండ్లు అమ్ముకునే తోపుడు బండిపైనే కొడుకు శవాన్ని ఉంచి,ఇంటికి తరలించారు.ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు స్పందించక పోవడం గమనార్హం.. అత్యవసర సమయంలో సహాయం చేయాల్సిన సమాజం..ఇలా వెనుకంజ వేయడం బాధాకరం.ఈ ఘటన మానవత్వం ఇంకా బతికే ఉందా అనే ప్రశ్నను మళ్లీ లేవనెత్తుతోందనే చర్చా కొనసాగుతుంది..అభివృద్ధి అంటే కేవలం భవనాలు, రోడ్లు కాదు.. ఆపదలో ఉన్న మనిషికి చేయూతనివ్వడం అనే వాదనలు లేకపోలేదు.పండ్లు అమ్ముకునే ఆ పేద దంపతులకు కలిగిన కడుపుకోత, ఆ బండిపై వారు మోసిన భారం.. వ్యవస్థలోని లోపాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుందనే చెప్పుకోవచ్చు.ప్రభుత్వాలు ఇలాంటి నిరుపేద కుటుంబాల కోసం ఉచిత వైకుంఠ రథాలు లేదా మృతదేహాల తరలింపు వాహనాలను అందుబాటులో ఉంచాలని మానవత్వం ఉన్నవారు కోరుతున్నారు. ఇకనైనా సమాజంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది....



# హైటెక్ నిఘా హుళక్కేనా..?

## దుండగుల జాడేది....?

## నిఘా వైఫల్యమా...!

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** నగర నడిబొడ్డున జరిగిన భారీ దోపిడీ ఘటన కరీంనగర్ పోలీసుల నిఘా వైఫల్యాన్ని ఎండగడుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అత్యాధునిక సాంకేతికత, వందల కోట్లతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అందుబాటులో ఉన్నా, నిందితులు రెక్కీ నిర్వహించి దర్జాగా దోచుకుపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రక్షణ కల్పించాల్సిన యంత్రాంగం ఇతర వ్యవహారాలపై చూపుతున్న శ్రద్ధ, నేర నియంత్రణపై చూపడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### హైటెక్ నిఘా...చలాన్లకే పరిమితమా..?

స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా సుమారు 120 కోట్లతో నగరమంతటా సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లను ఏర్పాటు చేసిన విషయం విదితమే...ప్రధాన కూడళ్లలోని ప్రతి కదలికను పర్యవేక్షించే అవకాశం ఉన్నప్పటికీ, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడంలో యంత్రాంగం విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. కేవలం ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి చలాన్లు పంపడానికే ఈ సాంకేతికతను వాడుతున్నారా..అనే... ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిర్వహణ లోపమో లేక పర్యవేక్షణ కరువవడమో కానీ, భద్రతా వ్యవస్థలో లొసుగులు నేరగాళ్లకు వరంగా మారుతున్నాయనే ఆరోపణలు లేకపోలేదు..

### లోపించిన ముందస్తు నిఘా:

దోపిడీ జరిగిన రోజుకు ముందు పోలీసులు ఒక రాజకీయ నాయకుడి భూ వివాదానికి సంబంధించిన కేసులో అర్ధరాత్రి వరకు కోర్టుల చుట్టూ పోలీసులు అదే ప్రాంతంలో తిరగడం గమనార్హం. ఒకవైపు వివాదాస్పద అంశాలపై ఫోకస్ పెడుతున్న పోలీసులు, నగరంలో జరుగుతున్న కదలికలను గమనించడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆదివారం జిల్లా కేంద్రంలోని పిఎంజె జ్యువెలరీలో షాప్ లో ఐదుగురు దుండగులు చొరబడి బంగారు ఆభరణాలు అపహరించుకుని వెళ్లిపోయారు..అయితే సంఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్న దుండగులు దొరకపోవడంతో నిఘా వైఫల్యమే అని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి..ప్రజల భద్రత కోసం నిరంతర గస్తీ,పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని కరీంనగర్ వాసులు కోరుతున్నారు..

### పెరిగిన సాంకేతిక పట్టించేనా: ..?

దోపిడి జరిగి రెండు రోజులు గడిచిన నిందితుల ఆచూకీ దొరకకపోవడంపై పోలీసులు పూర్తిస్థాయిలో శ్రమిస్తున్నారు. 12ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గాలింపులు చేపట్టిన పోలీసులకు కొంత సమాచారం లభ్యమయినట్టు విశ్వసనీయంగా తెలిసింది.ఘటన స్థలంలో లభ్యమైన వేలిముద్రల ఆధారంగా దోపిడీకి పాల్పడిన నిందితుల వివరాలు ఎట్టకేలకు చిక్కినట్లు తెలుస్తుంది.వాటి ఆధారంగా అధికారులతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి గాలింపులు ముమ్మరం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.ఈ విషయంపై వివరణ కోరేందుకు పోలీస్ అధికారులను ఫోన్ లో సంప్రదించే ప్రయత్నం చేయగా స్పందించలేదు....



# ధాన్యం తూకం వేసి వెంటనే తరలించాలి

## వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి

## రైతుల ఖాతాల్లో 48 గంటల్లో డబ్బులు

## జిల్లాలో కలెక్టర్లు ఎప్పటికప్పుడు సమీక్షించాలి

## అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

## పంట కొనుగోలు పై, అకాల వర్షాల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ధాన్యం తూకం వేసిన వెంటనే తరలించాలని, రబీ 2025 2026 పంట సీజన్ సంబంధించి పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర నీటి పారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం రబీ 2025 2026 పంట కొనుగోలు పై రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధులు, వికలాంగులు మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె .రామ కృష్ణ రావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున సోమవారం జిల్లా కలెక్టర్లతో ఎమర్జెన్సీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందని అన్నారు. రబి సీజన్ కు సంబంధించి మే నెల కీలకం అయినందున తగిన ఏర్పాట్లు చేసి కొనుగోలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్లు సన్నద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అకాల వర్షాలు జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు , ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని తెలిపారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు త్రాగునీరు, షేడ్ నెట్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు ట్రాన్స్పోర్ట్ చేసేందుకు రవాణా శాఖ సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లా అధికారులు మరియు సంబందిత అధికారులు మిల్లుల వద్ద అన్లోడింగ్ ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలు, ఎంపీ ఓలు, డి సి ఓ, డి ఆర్ డి ఓ మరియు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకుంటూ అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు ధాన్యం తరలించాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవడం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత జిల్లా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని అన్నారు. లారీల కొరత, హమాలీల కొరత లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొన్ని జిల్లాల్లో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ల వల్ల ఇబ్బంది ఉందని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు గురికాకుండా జిల్లా కలెక్టర్లు, జిల్లా ఇన్చార్జి మంత్రులతో చర్చించి తమ దృష్టికి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి అధికారుల వారందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు పూర్తిస్థాయిలో రెస్పాన్స్ తీసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత సీజన్ కంటే ఈ సీజన్ లో వరి ధాన్యం పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా జగిత్యాల జిల్లాలో గోడౌన్ల సామర్థం నిండినట్లయితే రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చేనేత గోడౌన్లు ఉపయోగించే విధంగా తగిన చర్యలు మరియు ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రోక్యూర్మెంట్ కు సంబంధించి క్రిటికల్ ఏరియాలను మరియు జగిత్యాల జిల్లాలోని రైస్ మిల్లర్ల సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ఈ సీజన్ చాలా ఛాలెంజింగ్ సమయం అని అందుకు అన్ని విధాలా సిద్ధంగా ఉండాలని అన్నారు. రాష్ట్రాలు అకాల వర్షాలు ఉన్నందున టార్ఫలిన్ లు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వచ్చే రెండు నుండి మూడు వారాలు చాలా జాగ్రత్తగా ఉంటూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ మే నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ లు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలని రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని తెలిపారు. ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ ను పెంచాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ మే నెల మొత్తం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల మీదనే దృష్టి సారించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం నిల్వ ఉంచే గోడౌన్లు సరిపడా ఉండే విధంగా చూడాలని లేకుంటే ముందస్తు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే ప్రత్యక్షంగా సందర్శిస్తానని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే క్రమంలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే దృష్టి తీసుకురావాలని అన్నారు. జిల్లాలో లారీల కొరత అమలి కొరత గన్నీల కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒక కొనుగోలు కేంద్రం నుండి ఒక లారీ ఖచ్చితంగా మిల్లులకు వెళ్లాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల్లో అవసరం మేరకు టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)బి. ఎస్. లత, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ జితేంద్ర ప్రసాద్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్, డిసిఓ మనోజ్ కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' అవగాహన సదస్సులో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలు, జాతీయ ప్రకృతి వ్యవసాయ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే, రైతులతో కలిసి భూసార రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులు శాస్త్రవేత్తల సలహాలను పాటించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మార్క్ ఫెడ్ 10 వేల కోట్ల నష్టాల్లో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం క్వింటా మక్కలకు సుమారు 800 రూపాయల నష్టాన్ని భరిస్తూ రైతుల నుండి కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మక్కలకు 2,400 రూపాయల మద్దతు ధర ఇస్తామని చెప్పడమే తప్ప, ఆచరణలో చూపడం లేదని విమర్శించారు. ఎఫ్‌సీఐ ధాన్యం సేకరణలో జాప్యం చేయడం వల్లే కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులు ఇష్టానుసారంగా ఎరువులు వాడటం వల్ల భూసారం దెబ్బతిని దిగుబడి తగ్గుతోందని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేస్తూ పెట్టుబడి తగ్గించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఒకే రకమైన పంట కాకుండా మార్కెట్ డిమాండ్‌ను బట్టి పంట మార్పిడి చేపట్టాలన్నారు. లక్ష్మీపూర్ గ్రామంలో సీడ్ ప్రాసెస్ యూనిట్ పూర్తి చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏడీఏ తిరుపతి నాయక్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, సర్పంచ్ కవిత, ప్రొఫెసర్ సుజాత, శాస్త్రవేత్తలు రవి, రాజేష్, స్వాతి, ఏఈఓ హరీష్, ప్రజా ప్రతినిధులు ఏలేటి రాజీ రెడ్డి, పురిపాటి రాజీ రెడ్డి, బాల ముకుందం, రవీందర్ రెడ్డి, బాపూరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచార యత్నంలో నిందితుడికి 20 ఏళ్లు జైలు శిక్ష

**ధర్మపురి, ప్రభాతవార్త:**

గత మూడు సంవత్సరాల క్రితం ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన నిందితుడు సయ్యద్ అప్సర్ (60) కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానాను విధిస్తూ జగిత్యాల జిల్లా స్పెషల్ న్యాయమూర్తి రత్న పద్మావతి సోమవారం తీర్పునిచ్చారు. ఇట్టి కేసుకు సంబంధించి ధర్మపురి ఎస్ఐ మహేష్ వివరిస్తూ 2023 లో అప్సర్ అనే వ్యక్తి ఓ మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. నిందితుడిపై పోక్సో చట్టం కింద అప్పటి డిఎస్పి వెంకటస్వామి ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టుకు ఆధారాలు సమర్పించి, సరైన సాక్ష్యాలను ప్రవేశపెట్టారు.ఎలను విచారించిన న్యాయమూర్తి నిందితుడికి శిక్షను ఖరారు చేస్తూ, తీర్పునిచ్చారు.

## బీర్ పూర్ మండలం లో ఘనంగా రైతు వారం

. రైతులకు దిశానిర్దేశం చేసిన ఏ.ఓ తిరుపతి

**బీర్ పూర్, ప్రభాత వార్త.**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బీర్ పూర్ మండల కేంద్రంతో పాటు కండ్లపల్లి రైతు వేదికల్లో ఖిరైతు వారంఖి సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి తిరుపతి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో రైతులకు ఖరీఫ్ సీజన్ సాగుపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ తిరుపతి మాట్లాడుతూ భూసార రక్షణే లక్ష్యం అని, రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక మెళకువలు పాటించాలని సూచించారు. రైతులు తప్పనిసరిగా మట్టి పరీక్షలు చేయించుకోవాలని, నివేదికల ఆధారంగానే ఎరువులు వాడాలని కోరారు. పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. నానో టెక్నాలజీ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి, నానో యూరియా, నానో డి.ఏ.పి వంటి అత్యాధునిక ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం సన్న రకం వరి వంగడాలకు ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో.. బి.పి.టి 5204, ఆర్.ఎన్.ఆర్ 15048, కె.ఎన్.ఎం 11638, జె.జి.ఎల్ 1798, జై శ్రీరామ్, హెచ్.ఎం.టి సోనా వంటి రకాలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల భూమిలోని సూక్ష్మజీవులు నశించి, వాయు కాలుష్యం పెరుగుతుందని హెచ్చరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని, మానవ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. "రైతులు కేవలం దిగుబడిపైనే కాకుండా, నేల ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలి. సమతుల్య ఎరువుల వినియోగం, పంట మార్పిడి పద్ధతుల ద్వారా అధిక లాభాలు పొందవచ్చు."అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు వినోద్, శిరీషలు పాల్గొని సాంకేతిక అంశాలను యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై కూడా రైతులకు శిక్షణ ఇచ్చారు. వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## ముఖ్యమంత్రి హామీలు హర్షనీయం

**జగిత్యాల టౌన్ ప్రభ వార్త:**



ఈనెల 2న జరిగిన టీజీఈజేఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాలు ఉద్యోగ, పెన్షనర్ల కు ఊరటనిచ్చాయని, అందుకే ఈ నెల 5న టీ జీ ఈ జేఏ సీ తలపెట్టిన నిరాహార దీక్ష రద్దు చేసుకున్నట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో ఈ నెల 5న టీ జీ ఈ జేఏ సి తలపెట్టిన నిరాహార దీక్ష తో పాటు అన్ని నిరసన కార్యక్రమాలు సీ ఎం. హామీ మేరకు రద్దు చేసుకున్న సందర్భంగా సీ ఎం కీలక నిర్ణయాలు, హామీలను హరి అశోక్ కుమార్ వివరించారు. పీ అర్సీ పై వెంటనే నివేదిక సమర్పించాలని శివ శంకర్ కమిటీని ముఖ్య మంత్రి ఆదేశించారని, ఈ నివేదిక ఆధారంగా జేఏసీ నేతలతో చర్చించి కొత్త వేతన సవరణ ఫిట్మెంట్ ప్రకటిస్తామని, పెండింగ్ లో ఉన్న 5 డి. ఏ. బకాయిలను కలుపుతామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సీ. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు వెల్మల ప్రకాష్ రావు, ఎం. డి యాకుబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, సయ్యద్ యూసుఫ్, ఎం. డి. ఇక్బాల్, మహిళా కార్యదర్శి బొబ్బటి కరుణ, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్, మెట్ పల్లి అధ్యక్షులు కుందేళ్ల మురళి, మల్యాల అధ్యక్షులు రెవిన్యూ యాకుబ్, ధర్మపురి అధ్యక్షులు కే. గంగాధర్, రాయికల్ అధ్యక్షులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

## కట్టమైసమ్మ అమ్మవారి వార్షికోత్సవానికి రావాలని ప్రభుత్వ విప్ ఆహ్వానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఈ నెల 7న పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు సమీపాన గల మినీ ట్యాంక్ బండ్ వద్ద నిర్వహించనున్న శ్రీ కట్టమైసమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవానికి రావాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయ రమణారావుకు ఆలయ సభ్యులు సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యుడు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు మినీ ట్యాంక్ బ్యాండ్ వద్ద కొలువుదీరిన శ్రీ కట్టమైసమ్మ తల్లి రెండవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషకరమని, ఈ వేడుకల్లో భాగంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు, పండ్లు, పువ్వులు తన చేతుల మీద అందజేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకుడు మున్సిపల్ కౌన్సిలర్ బొడ్డుపల్లి శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యుడు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి జగదీష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు బూతగడ్డ సంపత్, ఆలయ కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, ముక్కెర రాజేశం పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి మండలం, దమ్మన్నపేట్ గ్రామానికి చెందిన మైదం రాజన్న (65) అనే వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ, ఆదివారం రాత్రి మరణించాడు. మృతుడి బంధువులు తెలిపిన ప్రకారం ఇవ్వరా ఇలా ఉన్నాయి. ధర్మపురిలో నిర్వహించిన ఓ శుభకార్యానికి హాజరైన రాజన్న ద్విచక్ర వాహనంపై తిరిగి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గమధ్యలో డాక్టర్ ఢీ కొట్టింది. వెంటనే చికిత్స కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## హన్మాజీపేటలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి

– ఐదుగురు అరెస్ట్

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేట గ్రామం సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. పోలీసులకు అందిన గోప్య సమాచారంపై వెంటనే చర్యలు చేపట్టిన సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పేకాటలో నిమగ్నమైన రామ్ రెడ్డి, దేవయ్య, సతీష్, భూమయ్య, రణదీర్ రెడ్డి అనే ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి పేక ముక్కలు, రూ.7,750 నగదు మరియు నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్టు తెలిపారు. పేకాట, గంజాయి వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ ప్రజలు ఇలాంటి ఘటనలపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారదాతల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో పేకాట స్థావరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు క్రమం తప్పకుండా దాడులు నిర్వహిస్తూ చట్టాన్ని అమలు చేస్తున్నారు. ఈ చర్యలతో గ్రామాల్లో శాంతి భద్రతలు మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గుర్తు తెలియని రైలు ఢీకొని యువకుడు మృతి

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట మండలం బిజిగిరిషరీఫ్ రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని రైలు ఢీకొని యువకుడు మృతి చెందాడు. రైల్వే పోలీస్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా చింతకాని గ్రామ నివాసి దేవళ్ళ రాజేష్ ( 33) సుమారు రెండు సంవత్సరాల నుండి వరంగల్ లో ఉంటూ కూలీ పని చేసేవాడు. ఎదో రైలు బండి లో వెళ్లుచు అట్టి రైలు బండి నుండి బిసుగిరి షరీఫ్ రైల్వే స్టేషన్ సమీపములో క్రింద పడగా చనిపోయినట్లు ఆయన తెలిపారు. అతని వద్ద ఉన్న మొబైల్ ఫోన్ ఆధారంగా మృతుని అన్న దేవళ్ళ సతీష్ కీ ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా, శవాన్ని గవర్నమెంట్ హాస్పిటల్ జమ్మికుంటకు తరలించి మార్చురీ లో భద్ర పర్చగా, మృతిని అన్న సతీష్ వచ్చి గుర్తుపట్టి, పోస్ట్ మార్టమ్ అనంతరం అంత్య క్రియల కొరకు వారి గ్రామానికి తీసుకవెళ్ళడానికి శవాన్ని అప్పగినుంచినట్లు తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీస్ రామగుండం హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## *జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య*

**ధర్మపురి, ప్రభాతవార్త:**



ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మెంగాని రాజకుమార్ (35) అనే యువకుడు జీవితంపై విరక్తి కలిగి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ధర్మపురి ఎస్సై మహేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. రాజ కుమార్ కు 18 ఏళ్ల క్రితం వివాహం కాగా, ఇద్దరు పిల్లలు జన్మించారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకోవడంతో అప్పులు కాస్త పెరిగాయి. అవి తీర్చలేని స్థితిలో మద్యానికి బానిసయ్యాడు. దాంతో తీవ్ర మనస్తాపం చెందిన సదరు యువకుడు ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి, జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి తండ్రి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు

కోరుట్ల వార్త

# ఆర్డీవో కార్యాలయంలో నూతనంగా ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల డివిజన్ స్థాయిలో నూతనంగా స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆర్డిఓ జీవాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను డివిజన్ స్థాయి అధికారులు, తహశీల్దార్లతో కలిసి స్వీకరించారు. ఈ ప్రజావాని ద్వారా 9 ఫిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్ లోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి




ప్రజావాణికి వచ్చారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 9 ఫిర్యాదులు రెవెన్యూ7, మున్సిపల్1, పంచాయతి రాజ్1 వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుసన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, డివిజన్ స్థాయి అధికారులు డీఎల్పిఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ, ఏడిఏ, డిఇ, సిడిపిఓ తహసిల్దార్, ఆర్అండ్ బి డిఈఈ, హౌసింగ్ డిఈ, ఏఎస్పి డిఓ, ఏబిసిడివో , ఏటీడీఓ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ విజయోత్సవ సంబరాలు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



దేశంలోని ఐదు రాష్ట్రాలు ఎన్నికలు జరగగా భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో అత్యధిక మెజారిటీతో ఘనవిజయం సాధించినందుకు మేడిపల్లి మండల కేంద్రంలో మేడిపల్లి మండల శాఖ తరపున పటాకులు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. భారతీయ జనతా పార్టీ మేడిపల్లి మండల అధ్యక్షులు చిట్యాల సురేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న పశ్చిమ బెంగాల్ లో ఇన్ని రోజులు బంగ్లాదేశ్ మయన్మార్ అక్రమ వలసదారులను చేర్చుకొని వారి మద్దతుతో అధికారం సాగించిన మమతా బెనర్జీ పరిపాలన నేటితో అంతమై పశ్చిమబెంగాల్లో సరికొత్త వాతావరణం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పాకిస్తాన్ ఉగ్రవాదులకు మద్దతుదారులుగా నిలుస్తున్న పాతబస్తీని ప్రక్షాళన చేసి తెలంగాణలో అధికారం వస్తుందని, అస్సాం పుదుచ్చేరిలో అత్యధికస్థానాలు గెలుపొందడం చాలా సంతోషంగా ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ పార్లమెంటు కో కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్.ఎన్. రెడ్డి, ధర్మ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోస్కి మధు, హనుమాండ్లు, దమ్మన్నపేట సర్పంచ్ లక్ష్మీ మ్రతి, బత్తిని రమేష్, మేకల రాజు, వడ్లగట్ల గణేష్, మేదరి శ్యామ్, ఆది రమేష్, నీల గంగాధర్, బోయిన రఘు, హనుమంతచారి, చంద రమేష్, అల్లే రాజేష్, నరేందర్, చంద రమేష్, సాయిరాం, పానుగంటి శేఖర్, జింక మధు,ఇట్టే సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో సోమవారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఇంటి వద్దకే ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రతిమ ఆరోగ్య రథం ద్వారా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు సుమారు 563 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య రథం ద్వారా ఈసీజీ, ఎక్స్ రే, మమ్మోగ్రఫీ, 2డీ ఈకో, రక్త పరీక్షలు వంటి సేవలు అందించారు. శస్త్ర చికిత్స అవసరమైన 66 మందిని ప్రతిమ ఆసుపత్రికి రిఫర్ చేశారు.మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత బస్సు సౌకర్యంతో రోగులను ఆసుపత్రికి తరలించి, వారికి ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడుగు భూమేశ్వర్, వైద్య సిబ్బంది, మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఫౌండేషన్ మేనేజర్ గీతారెడ్డి, అలీ, శ్రీకాంత్, రఘుపతి, శ్యామల, విజయ, దొరసాని, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు సెలవులు వర్తింపజేయాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలంలోని ఉపాధిహామి కార్మికులకు సెలవులు వర్తింప జేయ్యాలని , మేడే రోజున పనిచేయించడం అన్యాయ మని సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి ఏద్దండి భూమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రభుత్వ శాఖలో భాగమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్మికులకు ఎందుకు సెలవు ప్రకటించలేదని ప్రశ్నించారు.

# తక్కువ మార్కులు వచ్చాయని విద్యార్థిని ఆత్మహత్య

**భీమారం,ప్రభాతవార్త:**



పదో తరగతి ఫలితాలు ఆ ఇంట్లో విషాదాన్ని నింపాయి. తోటి విద్యార్థుల కంటే తనకు తక్కువ మార్కులు వచ్చాయన్న చిన్నపాటి మనస్తాపం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. భీమారం మండలంలోని ఒడ్యాడ్ గ్రామానికి చెందిన నిమ్మల రక్షిత, (15) ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించింది. అయితే, తనతో పాటు చదువుకున్న తోటి విద్యార్థులకు వచ్చిన మార్కుల కంటే తనకు తక్కువ మార్కులు రావడంతో రక్షిత, గత కొన్ని రోజులుగా తీవ్ర మానసిక ఆవేదనకు గురైంది. ఈ క్రమంలో సోమవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని గమనించిన రక్షిత, గదిలోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచింది. గమనించిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతురాలి తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడిపల్లి ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగం గా సోమవారం కోరుట్ల మండలంలోని యకీన్ పూర్, మోహనరావుపేట, అయిలాపూర్, పైడిమడుగు రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులకు నేల ఆరోగ్యం యాజమాన్యం, సాయిల్ హెల్త్ కార్డ్ ఉపయోగాలు, మట్టి నమూనా సేకరించే విధానం, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులపైన, జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, నానో యూరియా, నానో డిఏపి లపై కల్పించారు. ఈ కార్యక్రమం లో అగ్రికల్చర్ ఏవో నాగమణి, ఏఎంసీ ఛైర్మన్ పన్నాల అంజిరెడ్డి , సర్పంచ్ లు, గ్రామాల ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, రైతులు!! పాల్గొన్నారు.




# మండల కేంద్రంలో బిజెపి సంబరాలు

**కథలాపూర్ ప్రభాతవార్త,**



భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాల్లో విజయఢంక మోగించిన సందర్భంగా మండల కేంద్రంలో స్వీట్లు పంపిణి చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణతో పాటు దేశం మొత్తం కాషాయమయం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు, మండల అధ్యక్షులు మల్యాల మారుతీ,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి,కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, గాండరి శ్రీనివాస్, పిడుగు ప్రతాప్ రెడ్డి, ఆరే శివ, రాజాం ,ప్రసాద్, భూమయ్య, కిశోర్,రాము నాయక్,రాజేందర్,సత్యం, గంగారెడ్డి,జెలందర్ పాల్గొన్నారు.

# రైతు వేదికల్లో వారోత్సవాలు

**కథలాపూర్ ప్రభాతవార్త,**



సోమవారం మండలం లోని అన్ని రైతు వేదికల లో ప్రజాపాలన ప్రగతి నివేదిక రైతు వారోత్సవాలు కార్య క్రమాన్ని నిర్వహించారు .ఇందులో భాగంగా రైతులకు నేల సంరక్షణ ,భూసార పరీక్ష యాజమాన్య పద్దతులను తెలియచేస్తూ రైతులకు హెల్త్ కార్డులను పంపిణీ చేశారు, వానాకాలం సాగు చేయు సన్న రకాల గురించి, ప్రకృతి వ్యవసాయం,సమగ్ర పోషక యాజమాన్యం,పంట మార్పిడి,వేసవి దుక్కులు గురించి రైతులకు వివరించారు . ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కె.యోగిత , మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుంద్రా నారాయణ రెడ్డి , ఆయా క్లస్టర్ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచు లు ఏఎంసి డైరెక్టర్స్, ఆయా క్లస్టర్ ల రైతులు, ఏ ఈ ఓ లు శేఖర్ , హరీష్ ,సంధ్యారాణి, మోనిక ,సుష్మశ్రీ పాల్గొన్నారు.

# దేశాయిపేటలో గంజాయి పట్టివేత

## - ముగ్గురు అరెస్ట్

**భీమారం /మేడిపల్లి, ప్రభాతవార్త :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం దేశాయిపేట గ్రామ శివారులో పోలీసులు గంజాయి విక్రయాలను అడ్డుకొని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, దేశాయిపేటకు చెందిన పొన్నం కార్తీక్ (21), కట్కం రణధీర్ (23), కోరుట్లకు చెందిన కొప్పుల తరుణ్ (26)లు గత కొంతకాలంగా గంజాయి వినియోగం, అక్రమంగా విక్రయం చేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి సుమారు 60 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, మూడు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి తెలిపారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో గంజాయి వినియోగం, విక్రయం, కొనుగోలు లేదా కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# వరి కొనుగోళ్లకు కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక దృష్టి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 04, ప్రభాతవార్త:**





నిర్మల్ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు రైతుల వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సోమవారం ప్రత్యేక దృష్టి సారించారు. ఉదయం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించిన కలెక్టర్, మధ్యాహ్నం సారంగాపూర్ మండలంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### ప్రజావాణి అర్జీల్లో జాప్యం వద్దు

కలెక్టర్‌సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొని ప్రజల నుంచి స్వయంగా అర్జీలు స్వీకరించారు. విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలు, రేషన్ కార్డులకు సంబంధించి వందలాది దరఖాస్తులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,"ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే స్పందించాలి. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి అర్జీలను వారంలోగా పరిష్కరించాలి. ఒక శాఖ పరిధి దాటిన సమస్యలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని పరిష్కారం చూపాలి" అని ఆదేశించారు.

### వరి ధాన్యం కొనుగోళ్లు గడువులోగా పూర్తి చేయాలి

ఆలూరు కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రాప్రజావాణి అనంతరం కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూర్ మండలం ఆలూరు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు తీరును పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, తహసిల్దార్ విజయ కాంతారావు, ఎంపీడీవో లక్ష్మీకాంతరావు, సర్పంచ్ ఈర్ల చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హరిత

**కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మే 4, ప్రభాతవార్త :**



నిరుద్యోగ యువతీ యువకులు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో క్రీడలు యువజన సర్వీసుల శాఖ ఆద్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే జాబ్ మేళాకు సంబంధించి గోడప్రతులను అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్, యం. డెవిడ్,తో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటి గురుకులంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించే జాబ్ మేళాలో జిల్లా నుండి అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు ఉపాధి కల్పించడానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నారు. ఈ అవకాశంను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా క్రీడల యువజన సర్వీసుల శాఖ అధికారి అశ్వక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి మిల్లులకు తరలించాలి

-మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 04, ప్రభాతవార్త:**



ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని మందమర్రి మండలం సారంగపల్లి, బొక్కలగుట్ట ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో ఒక భాగంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు తడిచిన ధాన్యాన్ని ఆరబెట్టి కేటాయించిన మిల్లులకు త్వరగా తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. రైతు వివరాలను సిస్టం లో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా వారి గుర్తింపును ధృవీకరించాలని, రైతు భూమి విస్తీర్ణం, పండించిన ధాన్యం వివరాలను సరి చూడాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండే విధంగా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి రైతుల బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం బందారిగుంట గ్రామానికి చెందిన సుధాకర్ రవీందర్, శోభన్ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 556 లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలి పై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

మినిస్ట్రియల్ సిబ్బంది ఆత్మీయ సమ్మేళనం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఆర్జీ1 ఏరియాలో పనిచేస్తున్న మినిస్ట్రియల్ సిబ్బంది 2016 బ్యాచ్ సభ్యులు తమ పదేళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని సోమవారం ఆత్మీయ గెట్‌టుగెదర్‌ను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆద్యా బ్యాంకెట్ హాల్‌లో జరిగిన ఈ దశాబ్ది వేడుకలు స్నేహబంధాలను మరింత బలపరిచాయి. 2016లో ప్రారంభమైన ఈ ప్రయాణం 2026 నాటికి విజయవంతంగా పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సభ్యులంతా ఒకచోట చేరి పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా పదేళ్ల కాలంలో సాధించిన విజయాలు, ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను పరస్పరం పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "పదేళ్ల క్రితం మొదలైన మా బంధం ఇప్పటికీ అదే ఆత్మీయతతో కొనసాగడం ఆనందకరం. భవిష్యత్తులో కూడా ఈ స్నేహాన్ని నిలబెట్టుకుంటూ మరిన్ని విజయాలు సాధించాలి" అని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, సభ్యులకు జ్ఞాపికలు అందజేశారు. విందు కార్యక్రమంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు మరింత రంగు చేర్చారు. ఈ కార్యక్రమంలో ఇజ్జగిరి రాజు, అన్వేష్, సుజిత్, పద్మ, మాలతి, తస్లీం బేగం తదితరులు పాల్గొని సందడి చేశారు.

# విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై కమానపూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్టనున్న నేపథ్యంలో,ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ప్రకృతి వనరులను దోచుకోవడంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ తోడుదొంగలే

బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రకృతి వనరులను దోచుకోవడంలో బిఆరఎస్, కాంగ్రెస్ తోడుదొంగలే అని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు మాట్లాడుతూ ప్రకృతి వనరులను దోచుకోవడంలో గత బిఆరఎస్ ప్రభుత్వం అవలంభించిన విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధంగా కొనసాగిస్తోందని మండిపడ్డారు. బిఆరఎస్ ప్రభుత్వ హయాంలో మానేరు వాగులో జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు వ్యతిరేకంగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో పోరాటం చేశామని, తమ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం సంబంధిత అధికారులకు 50 కోట్ల రూపాయల భారీ జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉందని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇసుక దోపిడీ మరింతగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరు చెప్పి కోట్లాది రూపాయలు కొల్లగొట్టారని ఆరోపించారు. గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారిని ఎవ్వరినీ వదిలిపెట్టబోమని, ఖచ్చితంగా న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. చెక్ డ్యాం పేల్చివేతపై న్యాయవిచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయ రమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు.

# వైభవంగా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి రాథోత్సవం





**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కొండ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర (కొండ)స్వామి రథోత్సవం సోమవారం తెల్లవారు జామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా జరిగే కొండస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈసారి మరింత ఘనంగా జాతర ఉత్సవాలు జరిపారు. కార్య క్రమంలో భాగంగా ఉదయం వేళలోనే ఆలయ ప్రాంగణం భక్తులతో నిండి పోగా.. జగ్గాసాగర్ గ్రామ స్తులు, చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి తరలి వచ్చారు. డప్పు చప్పుల్లు,మంగళ వాయిద్యాల నినాదాల మధ్య, పురో హితుల వేద మంత్రోచ్ఛారణలతో ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు,అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారిని అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి,ఆలయ ప్రాంగణం లో ప్రదక్షిణ చేస్తుండగా భక్తులు గోవిందా గోవిందా నామస్మరణతో భక్తి పరవశానికి లోనయ్యారు. మహిళలు మంగళ హారతులు పట్టి స్వామివారిని ఆరాధించగా, యువకులు రథాన్ని లాగుతూ తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయం, పరిసరాలు విద్యుత్ దీపాలతో అలంకరించబడి ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. భక్తుల సౌకర్యార్థం గ్రామం లోని క్రెజీ బాయ్స్ యువజన సంఘము త్రాగు నీటి సదుపాయం కల్పించారు.జాతర రథోత్సవం సందర్భంగా పోలీసులు భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టగా..ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవం ప్రశాంతంగా ముగిసింది. అనంతరం గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లా డుతూ.. వెంకటేశ్వర స్వామి రథోత్సవం గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెడుతుందని, భక్తుల సహకారంతో ప్రతి ఏడాది మరింత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ పుల్ల సాయగౌడ్, ఉప సర్పంచ్ లక్క చిన్నయ్య,ఆలయ అర్చకులు చక్రపాణి మాధవాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :76



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 76 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జనాభ లెక్కల స్వీయ గణన 2027 పై జిల్లా స్థాయి అధికారులకు ఈరోజు సాయంత్రం ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి ఉద్యోగుల వరకు అందరు సెల్ఫీ ఎనిమరేషన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే.....

## కాలనీ ప్రజల కోసం బోర్‌వెల్ ప్రారంభం

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** మున్సిపల్ పరిధిలోని కాలనీవాసులు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కోవద్దనే సంకల్పంతో బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. సోమవారం పట్టణంలోని 9వ వార్డు శ్రీరామనగర్‌లో ఏర్పాటు చేసిన పబ్లిక్ బోర్‌వెల్‌ను ఆయన స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను తన దృష్టికి తీసుకురాగానే వెంటనే స్పందించి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు బోర్‌వెల్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరంగా తాగునీరు అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. మున్సిపల్ పరిధిలో మానేరు వాగు నీటితో పాటు మిషన్ భగీరథ ద్వారా రోజువిడిచి రోజు నీరు అందిస్తున్నామని, భవిష్యత్తులో ప్రతి ఇంటికి ప్రతిరోజూ నీరు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో ఒకే ట్యాంక్ ద్వారా నీరు సరఫరా చేసేవారమని, ప్రస్తుతం ఐదు ట్యాంకులు నిర్మాణంలో ఉన్నాయని, మరో భారీ ట్యాంక్ నిర్మాణం కూడా చేపడుతున్నామని వెల్లడించారు.కాలనీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పంపుల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్‌రావు, స్థానిక కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కమిషనర్ పి.రమేష్, వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ భారీ విజయం

### : మల్లాపూర్ మండల కేంద్రంలో సంబరాలు



**మల్లాపూర్ : ప్రభాతవార్త:** పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై మల్లాపూర్ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు .. గోపిడి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో.. స్థానిక భరతమాత కూడలి వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వానికి, అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టారని కొక్కు గంగాధర్ గారు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి , మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, మండల నాయకులు గడ్డం నర్సి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు గాండ్ల గంగరాజు, ఎర్ర రాజు, భూక్యా రాజశేఖర్, మొరపు గంగారాజం, కోలా రాజేందర్, కోప్పేలా లక్ష్మారెడ్డి, అడగట్ల ప్రసాద్, ముస్కెరి సంతోష్, సంతరాజం,, గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు

## డిజిటల్ ఎన్యూమరేషన్‌పై ప్రాక్టికల్ శిక్షణ

పూడూరులో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండవ బ్యాచ్ శిక్ష ణ..

యాప్ వినియోగంపై ఎన్యూమరేటర్లకు సమగ్ర మార్గదర్శనం ..



**కొడిమ్యాల, ప్రభాతవార్త:** సెన్సస్ 2027 కార్యక్రమంలో భాగంగా బ్యాచ్-2 శిక్షణలో రెండవ రోజు కార్యక్రమం జెడ్పీహెచ్ఎస్ పూడూరులో నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రాక్టికల్ మరియు డెమో ఆధారిత తర్ఫీదు అందించారు. శిక్షణలో భాగంగా మొబైల్ యాప్ వినియోగం, గృహాల వివరాల నమోదు ప్రక్రియ, రియల్ టైమ్ డేటా ఎంట్రీ విధానం, అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించే పద్ధతులపై విపులంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న అధికారులు యాప్ వినియోగంపై తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఛార్జ్ అధికారి మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ఖచ్చితమైన మరియు నాణ్యమైన డేటా సేకరణతో సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## నేలల సంరక్షణ,ఎరువుల వినియోగం కీలకం

. భూసార పరీక్షలు చేయించాలి.

. సన్న వడ్లు,ఆయిల్ పామ్ సాగు చేయాలి.

. రైతులు వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారుల సేవలు వినియోగించుకోవాలి

..జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

..తంగళ్లపల్లి,(ప్రభాతవార్త).

.సాగులో నేలల సంరక్షణ,ఎరువుల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా నేలల సంరక్షణ, ఎరువుల యాజమాన్యం,ప్రకృతి వ్యవసాయం,సన్న వడ్లు,ఆయిల్ పామ్ సాగు పై తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ,చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. అరైవ్.. అలైవ్ కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు,కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు.మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు.పోషకాహారం,ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు.ఈ నెల 04 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు రైతు



వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.నేలలు అన్ని ఒకే పోషకాలతో ఉండవని పేర్కొన్నారు.ఒక్కో నేలలో ఒక్కో విధమైన పోషకాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని, దీంతో భూసార వివరాలు వస్తాయని తెలిపారు.దానికి అనుగుణంగా నేలలో ఏ పంట వేయాలి.. ఏ ఏ ఎరువులు, పురుగు మందులు ఎంత మోతాదులో వినియోగించాలో తెలుస్తుందని వెల్లడించారు.ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడటంతో నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడిన పంట ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు కచ్చితంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు బోనస్ అందిస్తుందని వివరించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.అధిక దిగుబడి, లాభాలు ఉన్న ఆయిల్ పామ్ ను రైతులు సాగు చేయాలని సూచించారు. మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు.రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్,డీపీఓ షర్ఫుద్దీన్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని,వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీల పరిష్కారంపై దృష్టి సారించాలి

కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ప్రజావాణి అర్జీలపై అధికారులు దృష్టి సారించి, పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 220 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నేటి నుండి డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓ లు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు

## డాక్టరేట్ పట్టా పొందిన పేదింటి బిడ్డ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రేపాక గ్రామానికి చెందిన పేదింటి బిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ డి పట్టా పొందింది.గ్రామానికి చెందిన మీసాల హంసలీల రాజమౌళి ల కూతురు శ్రీజ అగ్రికల్చర్ అగ్రనామీలో శ్రీజ పట్టా పుచ్చుకుంది.తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ డాక్టర్ పి.మురళి చేతుల మీదుగా పట్టా అందుకుంది.ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని జిల్లెల్ల లో గల బాబు జగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్ గా శ్రీజ విధులు నిర్వర్తిస్తోంది.ప్రాథమిక విద్యను మండలంలోని తాళ్లపల్లె ప్రభుత్వ పాఠశాలలో,5వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తంగళ్లపెల్లి మండలం బాలికల గురుకుల పాఠశాల బద్దెనపెల్లిలో చదివి పదవతరగతిలో 10/10 మార్కులు సాధించింది.ఇంటర్ శ్రీచైతన్య కళాశాల హైదరాబాద్,బి ఎస్సి అగ్రి కల్చర్ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ లో,ఎమ్మెస్సి అగ్రికల్చర్ ఇన్ అగ్రనమి ఒడిస్సా వ్యవసాయ విశ్వ విద్యాలయం,పి హెచ్ డి అగ్రికల్చర్ ఇన్ అగ్రనామీ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయంలోపూర్తి చేసి తన ప్రతిభను చాటుకుంది.సాధారణ కుటుంబంలో జన్మించి డాక్టరేట్ పట్టాను అందుకున్న శ్రీజను బంధువులు,మిత్రులు అభినందిస్తున్నారు

## ఘనంగా మే డే వారోత్సవాలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

మే డే వారోత్సవాలు సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. వారోత్సవాల్లో భాగంగా కార్మిక తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్ టీయు జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు ఆధ్వర్యంలో కార్మిక జెండా ఆవిష్కరించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు యస్, సిద్దిరాములు పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం గ్రామ గ్రామ ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘ కార్మికులు స్వప్న, యాదవ్వ, బాలక్ష్మి, లక్ష్మి షేమిమ్, స్వప్న, మమత, లావణ్య, లత, స్వప్న, రమాదేవి, సునీత, లక్ష్మి, తెలంగాణ బహుళ జన బీడీ టేకేదార్ యూనియన్ నాయకులు దేవేందర్, శ్రీనివాస్, నర్సింలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ

ముస్తాబాద్ ప్రభాత వార్త

: చికోడ్ గ్రామములో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపిడిఓ లచ్చాలు సోమవారం పరిశీలించారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉదయం ఏడు గంటలకే వచ్చి వెంటనే పనులు ముగించుకుని,వెళ్లాల్సిందిగా ఎంపిడిఓ కూలీలకు వివరించారు.మంచి నీటి సదుపాయం,ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ పంచాయతీ కార్యదర్శికి సూచించారు.అనంతరం మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు

# సిరిసిల్ల వార్త

## నర్మాల లో రైతు వారోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం, నర్మాల రైతు వేదికలో సోమవారము "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహన కార్యక్రమం" లో భాగంగా "రైతు వారోత్సవం" విజయవంతంగా జరిగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరెశెట్టి విజయ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్, డా. ఆర్. సుధా రాణి లు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆయిల్ ఫామ్ సాగు తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సల్లాఉద్దీన్, విస్తరణ అధికారి సందీప్ లతోపాటు క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



..తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త).

.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు 200 మజ్జిగ ప్యాకెట్లను కాంగ్రెస్ జిల్లా ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ ఎండ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉదయం పూటనే పనులు ముగించుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు.అనంతరం మజ్జిగ ప్యాకెట్లను అందజేసిన ప్రశాంత్ కు ఉపాధి కూలీలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబెర్ కదారి ప్రతాపరెడ్డి, గుంటి శ్రీనివాస్,బండి రాజు,దుబ్బాక శ్రీనివాస్, గంగాధర బాలకిషన్,పన్యాల దుర్గారెడ్డి,దాసరి నరేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య,గణప లావణ్య, గణప సబిత,తంగళ్ళపల్లి తిరుపతి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## చౌడలమ్మా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



ఇల్లంతకుంట మండలములోని వెల్జిపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం అంగరంగ వైభవంగా చౌడలమ్మా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రారంభించారు.వేద పండితులైన పురోహితులు పవన్ శర్మ మరియు విఠల్ శర్మలతో పాటు శృంగేరి వంతుల్లు పాల్గొని ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభించారు.కార్యక్రమంలోపాల్గొని తోచిన సాయం అందించాలని యాదవ సంఘ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలోయాదవ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అనేక ఇబ్బందులు

వరి దాన్యం క్వింటాలుకు రెండు నుండి ఐదు కిలోల కటింగ్

కొండగట్టు అంజన్న సాక్షిగా వరి ధాన్యం కటింగ్ చేయలేదని నిరూపిస్తా

రాధాన్యం కటింగ్ చేయలేదని నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, గత ప్రభుత్వంలో వరి ధాన్యం క్వింటాలుకు ఐదు కిలోల వరకు కటింగ్ చేయలేదని అంజన్న సాక్షిగా నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బి ఆర్ ఎస్ నాయకులకు సవాల్ విసిరారు.జగిత్యాల మోతెరోడు పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు నిర్వహించారుఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూజీవన్ రెడ్డి కొడిమ్యాలలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉంది. చొప్పదండి నియోజకవర్గంలో వరిధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతున్నాయి. ప్రశ్నించే గొంతుక అని చెప్పుకునే జీవన్ రెడ్డి బిఆర్ఎస్ గొంతుకగా మారిపోయారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో క్వింటాలకు 10 కేజీల ధాన్యం కటింగ్ చేసి రైతులను గోసపెట్టిన బిఆర్ఎస్ పక్షాన జీవన్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. గత దశాబ్ద కాలంలో ఎన్నో వందల సార్లు బిఆర్ఎస్ అవినీతి పాలనపై విమర్శించిన మొదటి వ్యక్తి జీవన్ రెడ్డి. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులకు వ్యవసాయానికి 2 లక్షల 68 వేల కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఒక లక్ష 52 వేల కోట్లు ఖర్చు చేసింది.25 లక్షల మంది రైతులకు ఒకే దఫా రుణమాఫీ 21,000 వేల కోట్లు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులకు సైతం రుణమాఫీ అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి కేంద్ర ప్రభుత్వం లారీలకు జిపిఎస్ ట్రాకింగ్ సిస్టమ్ ఏర్పాటు వల్ల ధాన్యం సేకరణలో కొంత ఆలస్యం అయింది. రైతులను దోచుకునే సంస్కృతి కాంగ్రెస్ ప్రభుత్వానికి నాయకులకు లేదు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి ని విమర్శిస్తే ప్రజలు నవ్వుకుంటున్నారు. దశాబ్ద కాలం బిఆర్ఎస్ పార్టీని విమర్శించిన జీవన్ రెడ్డి వారి విమర్శలు త్వరగా మర్చిపోయారు అనుకుంటా. కానీ ప్రజలు మర్చిపోలేదు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి. బిఆర్ఎస్ హయాంలో క్వింటాలు కు 5 నుండి 10 కే జీ ల ధాన్యం దోపిడి జరిగిందా లేదా అని కొండగట్టు మీద ఒట్టు వేసి చెప్తున్న రాజీనామా చేయడానికి నేను సిద్ధం. బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో దోపిడి జరగలేదు అని కొండగట్టు మీద ఒట్టు వేసి బి అర్ ఎస్ నాయకులు చెప్పాలి. ప్రతిపక్షాలు విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలి కానీ అదే పనిగా విమర్శించడం అధికారం కోసం పాకులాడడం మానుకోవాలి అన్నారు.ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మాట్లాడుతూజిల్లా మంత్రి లక్ష్మణ్ కుమార్ అనునిత్యం జిల్లా కలెక్టర్ తో ధాన్యం కొనుగోలుపై చర్చిస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో సెర్ఫ్ పిఎసిఎస్ మెప్మా ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగలు కేంద్రాలు ప్రారంభభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన కరెంటు,సాగునీరు అందించడంతో గతంలో కన్నా అత్యధిక మొత్తం లో వరి పంట రైతులు సాగు చేశారు. జగిత్యాల జిల్లాలో 100 రైస్ మిల్లులు ఉండగా, కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సిఐ ధాన్యం సేకరణలో జాప్యం వల్ల రైస్ మిల్లులో ఇంకా గత సీజన్ ధాన్యం అలాగే ఉండిపోయింది. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎఫ్ సిఐ ద్వారా త్వరితగతిన ధాన్యాన్ని తరలించాలి. కేంద్ర ప్రభుత్వం దొడ్డు వడ్లకు మద్దతు ద్వారా ప్రకటించి సన్న వడ్ల కన్నా ఎక్కువ రేటు ఉండడం వల్ల దొడ్డు రకం సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. దొడ్డు వడ్ల కొనుగోలుకు కేంద్రం త్వరితగతిన చర్యలు చేపట్టాలి. మొక్కజొన్న కొనుగోలుకు 2,400 మద్దతు ధర ప్రకటించి కేంద్రం చేతులు దులుపుకుంటుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో క్వింటాలుపై రూ లు 1,000 అధికంగా భరించి మక్కలు కొనుగోలు చేస్తుంది. మార్క్ ఫెడ్ అదేవిదంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కేంద్ర ప్రభుత్వ ధోరణి వల్ల రెండు అత్యంత నష్టాల్లో కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం మక్కలు, దొడ్డు వడ్ల ఎగుమతిలో చొరవ చూపి త్వరితగతిన ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలి. లారీలకు జిపిఎస్ సిస్టం పెట్టడం వల్ల లారీ అసోసియేషన్ రైస్ మిల్లర్లకు కొంత ఇబ్బందిగా మారిందని ప్రభుత్వం జిపిఎస్ సిస్టం నిబంధనలు సడలించడం వల్ల ధాన్యం కొనుగోలు వేగంగా జరుగుతాయని అన్నారు.జీవన్ రెడ్డి గతంలో వ్యక్తిగతంగా విమర్శించిన పట్టించుకోలేదని ప్రభుత్వాన్ని పదేపదే విమర్శిస్తే ఊరుకునేది లేదని అన్నారు . ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఘాజంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ వాణి శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దామోదర్ రావు గట్టు సతీష్ అడువాల లక్ష్మణ్ గిరి నాగభూషణం బాలముకుందం రాములు సురేందర్రావు మహేష్ కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు ఇందిరమ్మ వెలుగు

పేదల గృహప్రవేశాల్లో ఎమ్మెల్యే ఆత్మీయ సందడి.

కండ్లపల్లి గ్రామంలో ఆత్మీయ పర్యటన, పరామర్శ..



**బీర్పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కండ్లపల్లి గ్రామంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పర్యటించారు. ఈ పర్యటన అత్యంత ఒకవైపు అభివృద్ధి ఫలాలు అందిస్తూ, మరోవైపు కష్టాల్లో ఉన్నవారిని పరామర్శిస్తూ ఆయన సాగించిన పర్యటన స్థానికుల్లో భరోసాను నింపింది.రాజకీయాల కంటే ప్రజల సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు.పేదవాడి సొంతింటి కల నిజం చేస్తున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇల్లు లేని పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే తన లక్షన్ని తెలుపారు. కండ్లపల్లి గ్రామానికి చెందిన తిరుమల గంగవ్వవెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల సాకారం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గృహప్రవేశ కార్యక్రమంలో భాగంగా రిబ్బన్ కటింగ్ చెసి కేవలం ఇంటిని ప్రారంభించడమే కాకుండా, గృహ యజమానురాలికి స్వయంగా చీరను కానుకగా అందజేసి, ఒక తోడబుట్టిన అన్నల ఆత్మీయత చూపిస్తూ ఆ కుటుంబం సంతోషంలో పాలుపంచుకున్నారు. ఎమ్మెల్యే చూపిన ఈ చొరవపై గ్రామస్థులు ప్రశంసలు కురిపించారు.పండుగ లాంటి గృహప్రవేశం అనంతరం, గ్రామంలో విషాదం నెలకొన్న గంగాధరి లక్ష్మీనారాయణ నివాసానికి ఎమ్మెల్యే వెళ్లారు. అనారోగ్యంతో మరణించిన లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. “ప్రభుత్వం మరియు పార్టీ పరంగా ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం“ అని భరోసా కల్పించారు. .ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తీరు పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తోగిటి సత్తమ్మ,ఉప సర్పంచ్ రవి, స్థానిక నాయకులు సురేందర్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రాజగోపాల్ రావు, నారపక రమేష్ , మాజీ సర్పంచ్ పర్వతం రవి వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఎలమట్ల హరీష్,సుషీన్ సృజన,రంగు లక్ష్మణ్, పూడూరు శ్రీలత రాజ్ కుమార్, చల్లా వినోద లక్ష్మణ్, తోడుసం ఇశ్రు, తోట శ్రీనివాస్, బనక సతీష్, పూరుక దిపకల్పన రామచందర్, బోడ సాగర్, మసీదు తిరుపతి, నర్సయ్య, కోనపల్లి శేఖర్, మరియు మాజీ సర్పంచ్ రవి ,సంతోష్ ,గ్రామ వార్డు సభ్యులు, ప్రజలు మండల స్థాయి నాయకులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

# గౌడ సోదరులను ప్రభుత్వం ఆదుకోవాలి

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.**

కథలాపూర్ మండల్ అంబారిపేట గ్రామంలో ఈ నెల 1న జరిగిన అగ్ని ప్రమాదంలో గౌడ కులస్తులు 24 ఎకరాలలో పెంచుకున్న ఈత మరియు తాటి వనం దగ్ధం కావడం జరిగింది. చేసే వృత్తిని కోల్పోవడంతో 50 కుటుంబాలు రోడ్డున పడతాయన్న కారణంతో,జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు అయిన డా చంద్రశేఖర్ గౌడ్ ను కలిసి వారికి గవర్నమెంట్ తరుపున సహాయం అందేలా చూడాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబారిపేట గ్రామ గౌడ కులస్తులు పాల్గొన్నారు.



## జగిత్యాల వార్త



# బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ భారీ విజయం

-జగిత్యాలలో సంబరాలు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై జగిత్యాల బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వానికి, అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టారని కొక్కు గంగాధర్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీకి పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పదాధికారులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు మేతరి అశోక్ జిల్లా కార్యదర్శి పాత రమేష్ .జిల్లా కోశాధికారి సుంకట దశరథరెడ్డి. రాగిళ్ల సత్యనారాయణ రూరల్ మండలం అధ్యక్షులు ఇట్నేని రమేష్ అర్బన్ మండల అధ్యక్షులు రామ్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు. బిజెపి కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి గడ్డల లక్ష్మి కడర్ల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామానికి చెందిన పోతు మానస సాగర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారికి చీరను కానుకగా అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని పునరుద్ఘాటించారు.మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తూ,అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తోందని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఐదు కోట్ల రూపాయలతో ఇందిరా మహిళా శక్తి భవనాన్ని నిర్మిస్తున్నామని, అలాగే మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ హోదా పొందడం వల్ల నూతన వృత్తి విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చాయని వివరించారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం జగిత్యాలలో ఆరు కోట్ల రూపాయలతో అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ ఏర్పాటు చేశామని,వృత్తి విద్యారంగాల్లో ఉన్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఇక ధాన్యం సేకరణ అంశంపై స్పందిస్తూ కేంద్రం లారీలకు జీపీఎస్ నిబంధన విధించడం వల్ల తొలుత మిల్లులకు ధాన్యం చేరడంలో కొంత ఆలస్యం జరిగిందని,అయితే నిబంధనల సడలింపుతో ప్రస్తుతం ధాన్యం తరలింపు వేగంగా జరుగుతోందని స్పష్టం చేశారు.ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గడ్డం నారాయణరెడ్డి,సర్పంచ్ దావా తిరుపతి,ఉప సర్పంచ్ స్వతంత్ర మహేష్, ఎంపీడీఓ విజయ లక్ష్మి,తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీఓ వాసవి,ఏఈ విజయ్,ఏపీఎం రాజుతో పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, వార్డు సభ్యులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# సామాన్యుడి సొంతింటి కల నెరవేరుతున్న వేళ

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో సంబరాలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

నివాసాలు లేని పేద మధ్యతరగతి వాళ్లను గుర్తించి నిబంధనల మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చిగురుమామిడి మండలంలో శరవేగంగా పూర్తి అవుతున్నాయి. ఇందులో భాగంగా బొమ్మనపల్లి గ్రామానికి చెందిన పులి దేవేందర్‌లత దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచ్ కొంకటి మోనిక, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలు నెరవేర్చి సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు. గత పదేళ్ల ప్రభుత్వ పాలన లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం కూడా చేయకపోవడం సామాన్యుడిని అవహేళన చేసినట్టేనని అన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా వందలాది ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. అతి స్వల్ప కాలంలోనే ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ఐదు లక్షల రూపాయలు విడతల వారీగా జాప్యం చేయకుండా మంజూరు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని అన్నారు. త్వరలోనే అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల రెండవ విడత జాబితా కూడా సిద్ధం చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న పులి దేవేందర్ లత దంపతులను కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందించి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు గీకురు రవీందర్,డీసీసీ కార్యదర్శి బదుకోలు దేవేందర్ రెడ్డి,డీసీసీ కార్యదర్శి సాంబారి బాబు,పంచాయతీ కార్యదర్శి వేముల నాగరాజు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, దోమ శ్రీనివాస్ రెడ్డి, రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్, వార్డ్ సభ్యులు అందె సంపత్,గ్రామ శాఖ అధ్యక్షుడు మాచమల్ల రమణయ్య, మిట్టపల్లి ఆదర్ష్ తదితరులు పాల్గొన్నారు.



## రాజకీయం వద్దు.. అండగా ఉందాం వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలర్స్‌లో జరిగిన దోపిడీ కాల్పుల ఘటనను రాజకీయంగా మలచడం తగదని కాంగ్రెస్ నాయకుడు వెలిచాల రాజేందర్ రావు స్పష్టం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి బాధితులకు అండగా నిలవాల్సిన సమయంలో ప్రజల్లో అభద్రత భావం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని విమర్శించారు. సోమవారం సాయంత్రం గాయపడిన బాధితులను ఆసుపత్రిలో పరామర్శించిన రాజేందర్ రావు, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల వైద్య ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఘటన జరిగిన జ్యువెలరీ దుకాణాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. పోలీసులు తక్షణమే స్పందించి దర్యాప్తు ముమ్మరం చేసినట్లు తెలిపారు. నిందితులను త్వరలోనే పట్టుకుని కఠినంగా శిక్షి స్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు, వ్యాపారులు ఎలాంటి భయాందోళనకు గురికావద్దని సూచించారు.



## రెనేలో అత్యాధునిక చికిత్సలు అభినందనీయం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

హైదరాబాద్ మినహా తెలంగాణ మొత్తంలో మోకాలు కీలు మార్పిడికి రోబోటిక్ చికిత్సా విధానాన్ని జిల్లా కేంద్రమైన కరీంనగర్ కి తీసుకురావడంతో రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామి,మేనేజింగ్ డైరెక్టర్ డా.బంగారి రజని ప్రియదర్శినిలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు. ఆదివారం దోపిడి దొంగల కాల్పుల్లో గాయపడ్డ వ్యక్తిని పరామర్శించడానికి బండి సంజయ్ రెనే హాస్పిటల్ ను సందర్శించారు.అందులో భాగంగా ఈ మధ్య కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన రోబోటిక్ వైద్య విభాగాన్ని సందర్శించి పనిచేసే విధానాన్ని గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎక్కువ ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఇంత మంచి వైద్య పరికరాలను తీసుకురావడం అనేది సాహసోపేతమైన నిర్ణయమని తెలిపారు.ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు ప్రవీణ్ రావు, సోమిడి వేణు, బీజేపీ నాయకులు,హాస్పిటల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ డెయిరీ కేంద్రాలు ఆర్థిక భరోసా నేస్తాలు

### పాలకేంద్ర సొంత భవనాన్ని ప్రారంభించిన చైర్మన్

**చిగురుమామిడి, ప్రభాత వార్త :**

కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో నడిచే పాల కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్యులకు ఆర్థిక భరోసానందించే ప్రియ నేస్తాలని కరీంనగర్ డైరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు.చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో ఇటీవల నిర్మాణం పూర్తి చేసుకున్న పాల ఉత్పత్తిదారుల సహకార సొంత భవనాన్ని కరీంనగర్ డెయిరీ జిల్లా చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు సోమవారం రోజున ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల నిరంతర సహకారంతో నడిచే నవాబుపేట పాలకేంద్రం తమ స్వంత 15 లక్షల రూపాయల నిర్మాణ వ్యయంతో బిల్డింగ్ నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల్లో దాదాపుగా 22 వరకు సొంత పాలకేంద్ర భవనాలను నిర్మించుకోవడం హర్షించదగిన విషయమని అన్నారు. పాల ఉత్పత్తి సేకరణలో తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ జిల్లాను ముందంజలో ఉంచడానికి జిల్లా నాయకత్వం పటిష్టంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట డైరీ చైర్మన్ నరేందర్ సింగ్,డైరీ బోర్డు డైరెక్టర్ అంతం నారాయణ రెడ్డి,హుస్నాబాద్ ఏరియా మేనేజర్ చింతపూల నాగయ్య, పిఅండ్ఐ కె శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి రెడ్డి, రూట్ సూపర్వైజర్ సీత రవి, అగ్రహారం మేనేజర్ రవీందర్,వెటర్నరీ అసిస్టెంట్ సురేష్,నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం కార్యదర్శి కుంబం శ్రీనివాస్,డైరెక్టర్లు ఇనుగాల నిరంజన్ రెడ్డి,గుళ్ళ నాగరాజు,పోతరవేణి రాజయ్య,కాశవేణి రాజయ్య,పిల్లి ప్రశాంత్, సంది రాం రెడ్డి,మంద రవీందర్,గుళ్ళ రవి,మర్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి



కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు.మొత్తం 99 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు.త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 75 దరఖాస్తులు,హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 14 దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్,రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం దరఖాస్తులు 188.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్,జెడ్పి సీఈవో శ్రీనివాస్,ఏవో సుధాకర్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో రైతు వారోత్సవాలు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

మండల పరిధి లోని రైతు వేదికల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా



చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను ఏ. ఓ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ సంరక్షణ, సమతులు ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం,నాణ్యమైన విత్తన వినియోగం, పంట రకాలు వ్యవసాయ యంత్రికరణ అంశాల పై అవగాహ కలిపించారు.జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్య లక్షీ ్మ, డాక్టర్ ప్రమోద్ సర్పంచ్ లు రైతులు పాల్గొన్నారు

## బాధితుడిని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి

**రామగిరి ప్రభాతవార్త**

రామగిరి మండలం లద్నాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం సత్యనారాయణ గౌడ కు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు ఫ్యాక్చర్ కాగా మాజీ జెడ్పిటిసి మైదం భారతి వరప్రసాద్ పటేల్ సోమవారం బాధితుని ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షి ంచారు.



# మూఢనమ్మకాలను నమ్మిభూత వైద్యుల చేత మోసపోకండి.....

## డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు)...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి నుండి శ్రీరాములపల్లి , మడిపల్లి కి వెళ్లే మూడు దారులలో ఆదివారం అర్ధరాత్రి భూత వైద్యులచే స్టార్ ఆకారంలో ముగ్గు పోసి పసుపు కుంకుమ, నిమ్మకాయలు, న్యూస్ పేపర్ తో మనిషి ఆకారంలో తయారు చేసిన బొమ్మ. ఒక రూపాయి బిళ్ళ , ముగ్గు పోసి పూజలు నిర్వహించినట్లు ఆనవాళ్లు కనిపించడంతో ఆ ప్రాంతంలో నుండి వెళ్లే ప్రజలు భయభ్రాంతులకు గురై సంఘటన స్థలం చూసి భయంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని స్థానికుసమాచారం అందుకున్న డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు) ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అశాస్త్రీయమైన పద్ధతులను అవలంబిస్తూ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు, అనారోగ్య సమస్యలకు గురైన పేద, మధ్యతరగతి వారు భూత వైద్యులను ఆశ్రయించి వారికి వేలాది రూపాయల డబ్బులు చెల్లించి ఇలాంటి చేతబడులు కూడళ్ల వద్ద దింపి పోయడాలు చేయడం అజ్ఞానమని అన్నారు. ఆర్థిక పరిస్థితులు బాగు లేకుంటే కష్టించి పనిచేస్తే డబ్బులు వస్తాయని, అనారోగ్యానికి గురైతే శాస్త్రీయ పద్ధతులలో హాస్పిటల్స్ కెళ్ళి డాక్టర్లకు చూపించుకొని మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఇలాంటి ఆశాస్త్రీయమైన మూఢనమ్మకాలకు ప్రజలు భయపడకూడదని నిర్భయంగా బ్రతికే విధంగా జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పేపర్ తో తయారు చేసిన బొమ్మను కాల్చి, కట్ చేసిన నిమ్మకాయలను అక్కడినుండి తీసివేసి, ముగ్గు, పసుపు కుంకుమ చల్లిన ఆనవాళ్లను నీటితో శుభ్రం చేశారు.



# జమ్మికుంట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో..

## 250. పైన కుక్కలకు కుటుంబ నియంత్రణ, శస్త్రచికిత్సలు..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30వార్డులలో వీధి కుక్కలు (శునకాలు) మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది గుర్తించ వినూత్న ప్రయోగం చేపట్టారు. వీధుఓలన విచ్చవిగా తిరుగుతున్న కుక్కల సంతతి ఇక పెరగడం మున్సిపాలిటీ పాలకవర్గం, మున్సిపాలిటీ అధికారులుసరికొత్త ప్రయోగం చేపట్టారు. కుక్కలను బందించి తీసుకెళ్లే వారిని పిలిపించి కొత్త మొత్తంలో చెల్లించారు. సోమవారం పట్టణంలోని పలు వీధుల్లో తిరుగుతున్న కుక్కలను వాటిని బంధించి హుజురాబాద్ పట్టణ సమీపంలో ఉన్న శస్త్ర చకిత్స నియర్వహించే సెంటర్‌కు తరలించారు. కుక్కలలో ఇక సంతాన ఉత్పత్తి జరగకుండా ఆడ, మగ కుక్కలకు గర్భాదారణ కాకుండా ఇంజక్షన్‌లు ఇచ్చారు. కక్కల వల్ల రేబిస్ వ్యాధి సోకకుండా వాటికి వ్యాధికి వాక్సినేషన్ చేసారు. విధుల్లో కుక్కల వల్ల రోగాలు ఆకుండా పిల్లలకు అపాయంజరకుండా ఈ వేసవి కాలంలో వాటికి (ఎర్రి) చిచ్చి సోకకుండా వ్యాన్సినేషన్ వేయించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్), కమీషర్ మల్లిఖార్జున్ అధేశాల మేరకు కుక్కలను తరలించారు. మున్సిపాలిటీ పరిధిలో కుక్కలను తరలించారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైన వీధి కుక్కలు కనిపిస్తే.. మున్సిపల్ అధికారులకు సమచారం అందించాలని కమీషనర్ మల్లిఖార్జునస్వామి తెలిపారు. వీధి కుక్కలు మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కనిపించిన సానిటరీ అధికారులకు సమాచారం ఇస్తే వాటిని పట్టుకుని వ్యాక్సినేషన్ ఇంజక్షన్‌లు వేసి వదిలేస్తామన్నారు.



# గూడూరులో ప్లాస్టిక్ నిషేధం:

## పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం.

## పర్యావరణ పరిరక్షణే లక్ష్యం:

## స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందుబాటులో ఉంచిన పంచాయతీ

కమలాపూర్: ప్రభాతవార్త.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించిన గూడూరు గ్రామ పంచాయతీ ప్లాస్టిక్ వాడకంపై ఉక్కుపాదం మోపింది. సోమవారం పంచాయతీ కార్యదర్శి జ్యోతి సమక్షంలో, గ్రామ సర్పంచ్ వనజ కళాధర్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తూ పాలక మండలి చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఎంపీఓ చేతన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా తీర్మానాన్ని



ఆమోదించారు. గ్రామాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించిన పాలకవర్గం తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్ల సమస్యల పరిష్కారంతో పాటు పలు అభివృద్ధి పనులకు కూడా పచ్చజెండా ఊపింది. ముఖ్యంగా ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తూ, వాటికి ప్రత్యామ్నాయంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2000 స్టీల్ ప్లేట్లు, 2000 స్టీల్ గ్లాసులను అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. గ్రామంలో జరిగే శుభకార్యాలు, విందులు, ఇతర ఫంక్షన్లకు ప్రజలు వీటిని ఒక రూపాయి కిరాయి తో,వినియోగించుకోవాలని పాలకవర్గం విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, “ప్లాస్టిక్ వాడకం వల్ల భూమి, నీరు కలుషితమవుతున్నాయి. పశువులు ప్లాస్టిక్ తిని చనిపోతున్నాయి. మన భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గూడూరును అందించాలంటే ఇప్పుడే మనం మారాలి. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కాదు, తరతరాలు నిలిచే సంప్రదాయాన్ని పాటిద్దాం“ అని పిలుపునిచ్చారు. ప్రజలంతా సహకరించి గూడూరును ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. పంచాయతీ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో, ఉప సర్పంచ్ మమత నాగరాజు, వార్డు సభ్యులు, పిల్లల రాజు, బయగాని సుమంత్, పాక రాజు,గుడికందుల మధు, కుమ్మరి ప్రసాద్, నద్దునూరి శివ, నాగరాజు,గాజుల వనమాల నరేష్,బండి సుజాత నవీన్, పాల్గొన్నారు.

# హుజూరాబాద్, జమ్మికుంటలో.. బిజెపి శ్రేణుల సంబురాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:

దేశంలో సోమవారం వెల్లడించిన ఎన్నికల ఫలితాలలో మూడు రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి రావడంతో హుజూరాబాద్, జమ్మికుంట పట్టణాలలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు అంబరాన్నంటే సంబరాలతో బాణసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ అస్సాం రాష్ట్రంలో మూడు సార్లు, పుదుచ్చేరి లో రెండవ సారి అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుని, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో తొలిసారిగా బిజెపి పార్టీ రెండు వందల సీట్లతో అధికారాన్ని దక్కించుకున్న సందర్భంగా ఐదు రాష్ట్రాల్లో బీజేపీ కి ఓటు వేసిన ఓటరు మహాశయులకు కృతజ్ఞతలు తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బంగ్లాదేశ్ దొంగ ఓట్లతో గెలిచిన మమతాబెనర్జీ స్థానిక ప్రజలను, హిందు కుటుంబాల పై దాడులు చేస్తూ అభివృద్ధి కుంటుపడిందని మమతా బెనర్జీ పాలనతో విసిగిపోయిన ప్రజలు నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలనను నమ్మి బిజెపి కి పట్టం కట్టారని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు, ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి కైలాసకోటి గణేష్, ఆడువాల శ్రీధర్, రాజేష్ ఠాకుర్, ఒడ్నాల చంద్రిక, నిరూపరాణి, కేస స్వరూప, గుర్రం పరుశురాం, రాకేష్ ఠాకూర్, ఆకుల తిరుపతి, పోచయ్య, రాయబారపు సురేష్, కొండ్లే నగేష్, గంగాభవాని, ఇటుకాల స్వరూప, శ్రీవర్తి ప్రవీణ్, కనుమల్ల లక్ష్మీ ్మ, సులోచన, యాంసాని సమ్మయ్య, ఎదులాపురం అశోక్, పంజాల అనిల్, అప్పాల రవిందర్, పోడేటి అనిల్, వెంకట్రాజం,మహేందర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రధానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన జమ్మికుంట పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జమ్మికుంట పట్టణానికి చెందిన అదే పాఠశాల పూర్వ విద్యార్థి, పవన్ మొబైల్ షాప్ యాజమాన్యం శ్రీనివాస్ దంపతులు నగదు బహుమతులు



అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) పదవ తరగతి పరీక్షలల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన సిహెచ్ విష్ణువర్ధన్ ,బి దీప్తేశ్ , సిహెచ్ అభినవ్ విద్యార్థులకుప్రథమ బహుమతి రూ 3500,ధ్వితీయ బహుమతి రూ3500, తృతీయ బహుమతి రూ 3000 నగదు బహుమతి ప్రదానం చేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఇలా ప్రస్తుత విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని విద్య పట్ల ఎక్కువ శ్రద్ధ ఉన్నట్లయితే లక్ష్మీ ్మ కటాక్షం లభిస్తుందని తెలిపారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్ లో కూడా ఇలాగే మంచి మార్కులు సాధించి మంచి స్థానంలో ఉండాలని కోరారు. సమ్మయ్య తెలుగు ఉపాధ్యాయులు బహుమతి ప్రదాతను, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో సెన్సెస్ పూర్తి చేయాలి... ..

## జిల్లా డిప్యూటీ గణాంక అధికారి...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా తీసుకున్న సెన్సెస్ నమోదు కార్యక్రమానికి ట్రైనర్ లకు శిక్షణ చివరి రోజు కావడంతో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో జిల్లా డిప్యూటీ గణాంక అధికారి కిషన్ రావు సోమవారం శిక్షణ తీసుకుంటున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సెన్సెస్ వివరాలలో పొందుపర్చిన ప్రతి అంశాన్ని నింపాలని, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం పూర్తవుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఈ నెల 11 నుండి జూన్ 9 వరకు ఈ సర్వే పూర్తి చేసి అందించాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక ల సహకారంతో ఈ సర్వే విజయవంతం చేయాలన్నారు. ఈ సర్వే ఎటువంటి సందేహాలు వచ్చిన నివృత్తి చేసుకొని, మొత్తం అంశాలను నమోదు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు ఈ సర్వే పూర్తి స్థాయిలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ట్రైనర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్‌కు తగ్గట్టు పంటల మార్పిడి అవసరం

-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు
-ఆయిల్ ఫామ్, వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



రైతులు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణరావు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 'రైతు వారం' కార్యక్రమంలో సోమవారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలో నిర్వహించిన రైతు వేదిక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకే పంటపై ఆధారపడకుండా ఆయిల్ ఫామ్, పప్పుదినుసులు, వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని అన్నారు. రైతు సంక్షేమం, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే సమాజం సంతోషంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'మీ విజ్జన్న భరోసా' పథకం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలో కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు జరుగుతోందని తెలిపారు. రైస్ మిల్లర్లు, అధికారులతో సమన్వయం చేస్తూ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో చివరి గింజ వరకు వడ్లను కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కటింగుల పేరుతో రైతులను దోపిడీ చేశారని బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం అందకపోవడం అన్యాయమని అన్నారు. తాను ఎప్పటికీ రైతు పక్షాన ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమారస్వామి , మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సేవలు బలోపేతం

పిల్లల విభాగంపై ప్రత్యేక దృష్టి
ఈఎన్టీ వైద్యుడితో శస్త్రచికిత్సలు ప్రారంభం
గడువుల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఆసుపత్రి పనితీరుపై అధికారులతో చర్చించారు. పిల్లల విభాగంలో ఓపీ, ఐపీ సేవలను బలోపేతం చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే అదనపు పీడియాట్రిక్ వైద్యులను నియమించుకోవాలని సూచించారు. ఈఎన్టీ విభాగాన్ని పటిష్ఠం చేయడానికి కాంట్రాక్ట్ ప్రాతిపదికన వైద్యుడిని నియమించి, ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు ప్రారంభించాలన్నారు. అలాగే ఆసుపత్రిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ కృపాబాయి, డాక్టర్ శిరిష, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు భూమి కేటాయించాలని వినతి



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పట్టణంలోని సుభాష్‌నగర్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం భూమి కేటాయించాలని డా. బీ.ఆర్. అంబేద్కర్ సంఘం ప్రతినిధులు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. 779 సర్వే నంబర్లకు చెందిన ప్రభుత్వ భూమిలో 10 గుంటల స్థలాన్ని కేటాయించాలని కోరారు. వినతిని స్వీకరించిన తహసీల్దార్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే సంబంధిత స్థలంపై సర్వే నిర్వహించి భూమి కేటాయింపుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, ఆరేపల్లి రాకేష్, మాజీ వార్డు సభ్యుడు ఆరేపల్లి ఇలా రావు, నాతరి మోహన్, ఆరేపల్లి రాయమల్లు, చిలుముల ప్రదీప్, ఆరేపల్లి రితీష్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప్ 2026 ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం ముగింపు

జూలపల్లి, ప్రభాతవార్త:






న్యూ లియోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంకల్ప్ 2026, వారం రోజుల ఉచిత వేసవి కాల శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా న్యూ లియోస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తాహిర్ పాషా మాట్లాడుతూ 2015 లో ప్రారంభమైన ఈ సంస్థ ఆధ్వర్యం లో 2015 లో కరాటే, సెల్ఫ్ డిఫెన్స్ లో 40 రోజుల, 2016 లో సోపీన్ ఇంగ్లీష్ పర్సనాలిటీ డెవలప్మెంట్ లో 40 రోజుల, 2017 లో కుట్టు శిక్షణ మరియు బ్యూటీషియన్ లో 45 రోజులు, 2018 లో డ్యాన్స్ లో 45 రోజులు, 2019 లో మగ్గం లో 30 రోజుల ఉచిత వేసవి శిక్షణ శిబిరములు ఏర్పాటు చేశామని అన్నారు. అనంతరం కరోనా కారణంగా శిబిరాలు ఏర్పాటు చేసే పరిస్థితి లేనందున కొంత విరామం తర్వాత గత సంవత్సరం 2025 లో సంస్కార్ 2025 ద్వారా సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కోసం యోగ, ధ్యానం, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథ్స్, మెమొరి ట్రైనింగ్ లాంటి వాటిలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ సంవత్సరం సంకల్ప్ 2026 ద్వారా విద్యార్థులకు కర్ర సాము, కత్తి సాము యోగాసనాలు ఆత్మరక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ ప్రముఖుల జీవిత చరిత్ర దేశభక్తి గీతాలు మరియు గ్రామీణ క్రీడలు మొదలైన వాటిలో వారం రోజుల పాటు 80 మంది విద్యార్థులకు ప్రముఖుల చే శిక్షణ అందించమని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల అభివృద్ధి గ్రామ అభివృద్ధి కి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణ అందించిన గురువులు సంపత్ కుమార్, యాదవ రాజు కి సన్మానం చేసి తదనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్ లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకుల అనిల్, హెడ్ మాస్టర్ లక్మణ్, అమరగాని ప్రదీప్ కుమార్, లోక లింగా రెడ్డి, కరాటే మాస్టర్ సంకేండ్ల లక్ష్మణ్, ఎలిగేటి శ్రీనివాస్, ఆవుల రాజు, అన్వర్, సాగర్, గుంటి శంకర్, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:** జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి. విశ్వప్రసాద్, అధ్యాపక బృందం సోమవారం గ్రామంలో అడ్మిషన్ల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విశ్వ ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వారు విద్యార్థులను, తల్లిదండ్రులను ప్రోత్సహించారు. ప్రభుత్వ కళాశాలల్లో లభించే వసతులు, నిపుణులైన అధ్యాపకుల బోధన, ఉచిత విద్య గురించి వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు.



# పెద్దపల్లి వార్త



## రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన

జూలపల్లి, ప్రభాతవార్త:



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం అబ్బాపూర్ రైతు వేదికలో రైతు వారం కార్యక్రమం ను వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ ఓ. సంపత్, డాక్టర్ వి. రత్నాకర్, డాక్టర్ ఎన్. యామిని సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు, శాస్త్రవేత్తలు రైతులకు భూసార పరీక్షల ఆవశ్యకత, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాధాన్యత, సన్న రకాల వివరాలు, భూమిలోని సేం ద్రియ కర్బన ప్రాముఖ్యత యూరియా వంటి రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, నేల సారాన్ని పెంచే పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము సాగుపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ హరీష్, ఏఈఓ శ్రీవాణి, హెచ్ఈవో, గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మ పో శాలు, పాక్స్ సొసైటీ కోఆర్డినేటర్ కరుణాకర్ లతో పాటు అధిక సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు. సదస్సు ముగింపులో రైతులు తమ సాగు సమస్యలపై శాస్త్రవేత్తలతో చర్చించి, సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## త్వరితగతిన ధాన్యం కొనుగోళ్లు చేయాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలో బి ఆర్ఎస్ నాయకులు వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సోమవారం సందర్శించారు సందర్శనలో భాగంగా మల్యాల గ్రామానికి చెందిన ఓ రైతు తాను మార్కెట్ యార్డులో గత 20 రోజుల కింద మక్కల పోసానని ఇప్పటివరకు మొక్కలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని రైతులనే సుతిలి పట్టుకు రమ్మంటున్నారని బి ఆర్ఎస్ నాయకులకు తెలిపాడు అనంతరం మండల మాజీ అధ్యక్షుడు నూనెటి సంపత్ యాదవ్. మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి. లు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు నత్త నడకన సాగుతున్న నేపథ్యంలో వరి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులు పడుతున్న ఇబ్బందుల్ని తెలుసుకున్నారు. వరి మొక్కజొన్న కొనుగోళ్ళలో వేగం పెంచి అన్నదాతలను ఆదుకోవాలని వర్షాలు కురిస్తే అన్నదాతలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నిదానపురం దేవయ్య తో పాటు ఆయా గ్రామాల పార్టీ సర్పంచ్లు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సాగుపై రైతులకు అవగాహన

**ఓదెల, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతిపాలనలో భాగంగా 6 రోజులు రైతు వారోత్సవాల్లో బాగంగా సోమవారంగుండ్లపల్లి రైతు వేదికలో రైతులకు శాస్త్రీయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఇందులో ప్రధానంగా నేల ఆరోగ్య పరిరక్షణ, సోయిలు హెల్త్ కార్డుపై అవగాహన అలాగే రైతులతో నేల సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఆయిల్ పామ్ సాగు, సహజ వ్యవసాయం నాణ్యమైన విత్తనాలు అలాగే సమతుల ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించారు. గుండ్లపల్లి సర్పంచ్ పుప్పాల స్వప్న శంకర్, కనగర్తి సర్పంచ్ చోప్పరి సంధ్య రాణి కుమార్, మండల వ్యవసాయ అధికారి బి బాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ రాహుల్, గుండ్లపల్లి పంచాయితీ సెక్రటరీ అర్చన రైతులు పాల్గొన్నారు



# రైతులు వానాకాలంలో సన్న రకాల వరి సాగు చేయాలి

మల్యాల/ ప్రభాతవార్త

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలంలోని మల్యాల ,నూకపల్లి, మానాల, తాటిపల్లి రైతు వేదికలలో సోమవారం రైతు వారోత్స వాలను నిర్వహించారు, ఈ సందర్భంగా రాబోయే వాన కాలంలో రైతులు అధిక డిమాండ్ వినియోదారులు కోరే వరి సన్న రకం పంటలను సాగు చేయాలని, అంతేకాకుండా ప్రభుత్వం ప్రకటించిన బోనస్ 500 అదనంగా పొందవచ్చునని వివరించారు, వానకాలం సంబంధించిన ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువులను పొందాలని, నెలసారం మట్టి




నమూనా సేకరణ పరీక్ష ఆరోగ్య కార్డుల ఆధారంగా వివిధ పంటలకు ఎరువుల యాజమాన్యం ద్వారా చేపట్టే విధానాన్ని ఈ సందర్భంగా వివరించారు, కాంప్లెక్స్ వాడవద్దని పంటల సిఫారసు మేరకే వాడాలని వరి కోయ్యలను కాల్చకూడదని జనుము జీలుగా వంటి పచ్చిరొట్ట ఎరువులను వేసుకొని మట్టిలోనే కలియ దున్ని ఎరువులను తయారు చేసుకోవాలన్నారు, పంటల మార్పిడి కింద ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పంటల సాగు వల్ల ప్రజలకు అధిక లాభాలు ఇస్తుందని, దీనికి ప్రభుత్వం మొక్కలకు సబ్సిడీతో పాటు నాలుగు సంవత్సరాల పాటు పెట్టుబడి సాయం కింద ఎకరానికి 4200 చొప్పున రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి శ్యాం ప్రసాద్ తెలిపారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్, ఉద్యాన శాఖ విస్తరణాధికారి నిమ్మ అనిల్ కుమార్, పలువురు సర్పంచులు రైతులు పాల్గొన్నారు,

# చొప్పదండి వార్త

## ఉద్యాన రైతు దినోత్సవాన్ని వినియోగించుకోండి

### ఉద్యాన శాఖ అధికారి రోహిత్

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించే ఉద్యాన రైతు దినోత్సవం మే ఐదున నిర్వహించనున్నందున, ఈసారి రైతులకు ఉపయోగపడే విధంగా ఈ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఉద్యాన శాఖ అధికారి రోహిత్ తెలిపారు. ఈ మేరకు సోమవారం రోహిత్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజాపాలన రైతు వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ ఉద్యాన శాఖ మే 5న ఉద్యాన రైతు దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వినూత్నంగా రైతులకు ఉపయోగపడే విధంగా నిర్వహించనున్నందున, కరీంనగర్ జిల్లా చొప్పదండి డివిజన్ పరిధిలోని రామడుగు, గంగాధర, చొప్పదండి మండలాల నుంచి ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి హాజరు అయ్యే ఉద్యాన రైతుల కు ఉచితంగా 20 గుంటల వరకు సీడ్ కిట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల పంట సాగు పై బొమ్మర వేణి రాజేశం, డ్రిప్ ఇరిగేషన్ పై పిండి సత్యనారాయణ రెడ్డి, మామిడిలో అధిక దిగుబడులు పై చైతన్య, సేంద్రియ వ్యవసాయంపై రవీందర్, తేనెటీగల పెంపకంపై సంజన రఘు, డ్రాగన్ ఫ్రూట్, పుచ్చ కల్టివేషన్ పై రామచంద్రారెడ్డి, పసుపు, అల్లం సాగుపై ఏవన్ రెడ్డి, ఆయిల్ పాం సాగుపై దశరథ రెడ్డి, పూల తోట సాగుపై తాటికొండ కుమారులు ప్రెజెంటేషన్ తో పాటు పూర్తిస్థాయిలో సాగు వివరాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఉద్యాన శాఖ పథకాలు, పంట మార్పిడి, ఆయిల్ ఫామ్ సాగు ఆవశ్యకత గురించి ఉద్యాన శాఖ అధికారులు వివరిస్తారని రోహిత్ తెలిపారు.

## ఆర్థిక సహాయం

రామడుగు, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యురాలు ఈసరి లక్ష్మీ మనరసమ్మ అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ రామడుగు మండల అధ్యక్షుడు అనుపురం పరశురామ్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం వారి కుమారుడు ఈసరి రాజు కు ధైర్యం చెప్పారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తూ దహన సంస్కార కార్యక్రమాల కోసం తన వంతుగా రూ. 3,000 ఆర్థిక సహాయం అందజేశారు.

## రైతు వారోత్సవ కార్యక్రమాలు

రామడుగు, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక.. ,99 రోజుల ప్రణాళిక లో భాగంగా సోమవారం నాడు రైతు వారోత్సవం కార్యక్రమం ను మండలంలో ని రామడుగు , వెదిర, దేశ్రాజ్పల్లి, గుండి (గోపాల్ రావు పేట), రుద్రారం (రంగసాయిపల్లి), వెలిచాల్ రైతు వేదిక కార్యాలయంలో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రభావతి వివిధ గ్రామాల సర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

## హనుమాన్ పెద్ద జయంతికి మంత్రులను ఆహ్వానించిన ఆలయ అధికారులు

మల్యాల /ప్రభాతవార్త



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 10 నుండి 12 వరకు జరిగే హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు రావలసిందిగారాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కొండగట్టు ఆలయ అధికారులు అర్చకులు కోరారు, ఈ మేరకు సోమవారం హైదరాబాదులోని మంత్రుల కార్యాలయాలకు వెళ్లి జయంతి ఆహ్వాన పత్రికలను అందజేశారు, కార్యక్రమంలో కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి, ఆలయ ఉప ప్రధానార్చకులు చిరంజీవి, వేద పండితులు పెద్దన్న శర్మ, సూపరిండెంట్ సునీల్ పాల్గొన్నారు,

## ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్యాల/ ప్రభాతవార్త మల్యాల



మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకం ద్వారా లబ్ధిదారులు గుండేటి శారద లక్ష్మీ మనారాయణ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ పథకం ద్వారా ఇంటి నిర్మాణం జరుపుకొని గృహం ప్రవేశం చేసిన సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు, అనంతరం ఎమ్మెల్యేను ఇందిరమ్మ లబ్ధిదారులు శాలువతో సత్కరించారు, కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

## అనారోగ్యంతో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మృతి

మల్యాల/ప్రభాతవార్త



మల్లీ అలా మండల కేంద్రానికి చెందిన కొండగట్టు దేవస్థానం మాజీ డైరెక్టర్, పట్టణ మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం నాగరాజు గౌడ్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు, సమాచారం తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నాగరాజు పార్థివ దేహానికి నివాళులర్పించి , వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మల్యాల లో బిజెపి శ్రేణుల సంబరాలు

మల్యాల /ప్రభాతవార్త

మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలలో కేంద్రంలోని మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయ దంకా మోగించారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమని సోమవారంమల్యాల మండలం బిజెపి శ్రేణులు ఆనందోత్సాహాలు నిర్వహించారు, ఈ సందర్భంగా, మూడు రాష్ట్రాల లో బిజెపి విజయం సాధించడం పట్ల అంగడి బజార్, అంబేద్కర్ చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు,



## నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలి

### వ్యవసాయ అధికారి మమత

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతులు తప్పనిసరిగా నేల ఆరోగ్య పరిరక్షణ పై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే ఏ ఏ నేలలలో ఏ పంటలు వేయాలో పూర్తి అవగాహన కలిగి ఉంటారని చొప్పదండి వ్యవసాయ అధికారి మమత పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చొప్పదండి, రుక్మాపూర్, వెదురు గట్ట, గుమ్లాపూర్, ఆర్నకొండ గ్రామాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవాల సమావేశాలు నిర్వహించారు. సమావేశాలలో వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న, సంపత్, రాజశేఖర్, సాయి ప్రసన్న, కవిత రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మట్టి నమూనాల సేకరణ, మట్టి పరీక్ష ఫలితాల వివరణ, సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, రైతు నమోదు చేసుకోవాలని కోరారు. సమగ్ర ఎరువుల యజమాన్యం, పంటల మార్పిడిలో పప్పు దినుసులు, నూనె గింజల పంటలు, ఆయిల్ ఫామ్ సాగు, ప్రకృతి వ్యవసాయం, యాసంగి దుక్కులు గూర్చి, నానో యూరియా ఉపయోగాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొలిమికుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, వెదురు గట్ట సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్, ఆర్నకొండ సర్పంచ్ వడ్లూరి లక్ష్మీ భూమయ్య లతోపాటు ఉప సర్పంచ్లు, గ్రామాల కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.

# మల్రిపల్లి ప్రాజెక్ట్ భూ నిర్వాసితునికి పూర్తి నష్టపరిహారం

ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో పరిష్కారం

గరిమ అగర్వాల్ సమక్షంలో సమస్య పరిష్కారం

రైతు దాది దేవయ్య ఆనందం వ్యక్తం

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**

వేములవాడ రూరల్ మండలంలోని మల్రిపల్లి గ్రామానికి చెందిన రైతు దాది దేవయ్య గత కొన్నేళ్లుగా నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. మల్రిపల్లి ప్రాజెక్ట్ పరిధిలో భూమిని కోల్పోయిన ఆయనకు రావాల్సిన పరిహారం పూర్తిగా అందలేదు.ఇటీవల శనివారం, ఆది శ్రీనివాస్, గరిమ అగర్వాల్‌తో కలిసి ప్రాజెక్టు పనులను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాది దేవయ్య తనకు రావాల్సిన నష్టపరిహారం ఇంకా పూర్తిగా అందలేదని ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన విప్, సంబంధిత అధికారులకు రైతు



వివరాలు సేకరించి మిగిలిన పరిహారాన్ని త్వరితంగా చెల్లించాలని ఆదేశిం చారు. ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి, మిగిలిన మొత్తం నిర్ధారించారు.సోమవారం రోజున, ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా రైతు దాది దేవయ్యకు పూర్తి నష్టపరిహారం అందజేయబడింది. దీంతో ఎన్నాళ్ల గానో ఉన్న ఆందోళనకు తెరపడగా, రైతు హర్షం వ్యక్తం చేశారు.మూడు రోజుల వ్యవధిలోనే సమస్య పరి ష్కారం కావడం రైతుల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రాజెక్ట్ పనులు ముమ్మ రంగా కొనసాగుతున్న నేపథ్యంలో, అధికారులు రైతుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నారని ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది.

## ఆర్మీ అధికారి రాజుకు జాతీయ ప్రతిభ పురస్కారం

**చందుర్తి / ప్రభాతవార్త:**

ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త ఆర్మీ అధికారి డాక్టర్ పెరుక రాజు అనువాద రంగంలో సాహిత్యానికి చేస్తున్న విశేష కృషికి గాను ప్రతిష్ఠాత్మకమైన నవ భారత కళా సాంస్కృతిక జాతీయ ప్రతిభ అనువాద సాహితీ పురస్కారం - 2026 ను అందుకున్నారు,తెలుగు భాషతో పాటు సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో వివిధ భారతీయ భాషల్లో ఆయన అందిస్తున్న అసాధారణ సాహిత్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. హైదరాబాదులో ని రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పెరుక రాజు కు అవార్డు ను అందజేశారు.భారతమాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ అయిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖకు చెందిన భారత ఆర్మీలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. జాతీయ కవిగా, రచయితగా, బహుభాషావేత్తగా ఆయన అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు.రాజు పలుకులు కవిత్వ ధోరణిలో అందరినీ ఆకర్షించాయి.సాహిత్యంతో పాటు



సామాజిక సేవలోనూ డా. రాజు ముందంజలో ఉన్నారు. పేద, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో ఆయన"మైగిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి దేశ మంతట సేవలందిస్తున్నారు."ప్రోత్సహించడమే నిజమైన బహుమతి" అన్నది ఆయన జీవన తత్వం.డా. పెరుక రాజు ఎన్నో ప్రతిష్ఠాత్మక సత్కారాలను అందుకుని జాతీయ స్థాయిలో ప్రముఖ సాహిత్య స్వరంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో డా రంజిత్, డైరెక్టర్, రాజశేఖర్, ప్రముఖ పారిశ్రామికవేత్త, పృథ్వీరాజు, నటుడు, దైవజ్ఞ శర్మ. బిక్కు నాయక్, నిర్మాత, వీర బోగ వసంత రాయలు, చాణక్య నటుడు రమేష్ పలు సినీ ప్రముఖులు, సాహితీ వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా..

## స్నేహితురాలికి స్నేహితుల చేయూత

రూ.24 వేలు నగదు అందజేత

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**

చిన్ననాటి స్నేహితురాలికి ఆపద రావడంతో అండగా ఉంటామంటూ స్నేహితులు ముందుకు వచ్చారు. స్నేహితురాలు భర్త రోడ్డు ప్రమాదంలో అకాల మరణంచెందగా, అధైర్య పడకుండా ధైర్యం ఉండేందుకు చిన్ననాటి స్నేహితులంతా కలసి వచ్చి చేయూతనందించారు.కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని రేణుక భర్త నరహరి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పదో తరగతి 2007-08 విద్యా



సంవత్సరంకు చెందిన స్నేహితులు కలిసి రూ.24 వేలు నగదును రేణుకకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేణుకకు ఎల్లవేళలా స్నేహితులమందరం అండగా నిలుస్తామని, అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఇక్కడ కాశవేణి మహేష్,భాగ్యలక్ష్మి ౹, రమ్య, సంగీత, సుఖన్య, భాగ్యలక్ష్మి ౹,రవి,కుమారస్వామి,మహేష్, సంపత్‌లు ఉన్నారు.

## భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి.స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. గండా దీపంలో నూనె పోశారు. నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్నారు. 50వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## వాలీబాల్ క్రీడాకారులకు సన్మానం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** వాలీబాల్ పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి మొదటి బహుమతి సాధించిన క్రీడా కారులను సన్మానించినట్లు ఉపసర్పంచ్ సాయి తెలిపారు. సోమవారం మండ లంలోని సుద్దాల గ్రామ పంచాయతీ ఆవరణలో మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ ఐపీఎల్లో మొదటి బహుమతి సాధించిన సుద్దాల క్రీడాకారులను శాలువ కప్పి సన్మానం చేశారు. ఇక్కడ వార్డు సభ్యులు రమేష్ గౌడ్, కనక సిద్ధిరాములు, విజయ్,వంశీ,కచ్చకాయల బాలరాజు, కచ్చకాయల మహేష్, నీరట రవి, మహేష్, మహేందర్, క్రీడాకారులు ఉన్నారు.



## సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో సోమవారం ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

**చందుర్తి / ప్రభాతవార్త** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని,బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని చందుర్తి ఎస్సై జిల్లెల రమేష్ అన్నారు,చందుర్తి మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంక్ డ్రైవ్ )బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ తనిఖీలో మొత్తం 13 మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు, 10 బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసులను నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## బంగారం విక్రయ దుకాణా యజమానుల తీరుతో ఉపాధి కోల్పోతున్నాం

పట్టణంలో దుకాణాలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేసిన స్వర్ణకారులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త:**





వేములవాడ పట్టణంలో బంగారం విక్రయిస్తున్న దుకాణాల నిర్వాకంతో తాము ఉపాధి కోల్పోతు న్నామని వేములవాడ పట్టణ స్వర్ణ కారులు తమ దుకాణాలను సోమవారం బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గిన్నెల శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని జ్యువెలరీ దుకాణాల యజమానులు వారి వద్ద బంగారం కొనుగోలు చేసే వినియోగదారులకు తామే ఆభరణాలు కూడా తక్కువ ధరకు తయారు చేసి ఇస్తామంటూ తమ ఉపాధిపై పొట్ట కొడుతున్నారని వాపోయారు. బంగారం విక్రయించే వరకు బాగానే ఉన్నా తమ పనిని కూడా వారే తీసుకొని తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా వారి వైఖరి మార్చుకోకుంటే తాము పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పట్టణ స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కత్రోజు వెంకటేష్, రాము, ప్రసాద్, శంకరయ్య, కట్ట రమేష్, రాజేష్, అరుణ్, సాయి తదితరులు ఉన్నారు.

## మట్టి ఆరోగ్యంపై అవగాహన, రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**రుద్రంగి ప్రభాత వార్త :**



రుద్రంగి మండలకేంద్రంలోని రైతు వేదిక భవనంలో సోమవారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రవ మానికి ఏఎంసీ చైర్మన్ తిరుపతి, సర్పంచ్ గండి నారాయణలు ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు.. అధికారులు రైతులకు మట్టి ఆరోగ్య నిర్వహణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మట్టి పరీక్షలు చేయించుకొని, అందిన నివేదికల ఆధారంగా ఎరువులను వినియోగించడం ద్వారా పంట దిగుబడి మరియు నాణ్యత పెరుగుతుందని తెలిపారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల మట్టి నాణ్యత తగ్గుతుందని, సమతుల్య ఎరువుల వినియోగం మరియు సేంద్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. అలాగే రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సాయిల్ హెల్త్ కార్డుల ప్రాముఖ్యతను వివరించి కార్యక్రమంలో వాటిని పంపిణీ చేశారు. ఈ కార్డుల ద్వారా భూమిలోని పోషకాల స్థితి తెలుసుకొని శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గి లాభాలు పెరుగుతాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో రైతుల సమస్యలు, పంటల పరిస్థితి, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలపై చర్చించగా, రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఈవో జ్యోతి, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతులు భద్రత పాటించి ప్రమాదాలు నివారించాలి

రామగిరి ప్రభాతవార్త

రైతులు భద్రత పాటించి విద్యుత్ ప్రమాదాలను నివారించాలి అని, రామగిరి, కమాన్ పూర్, ఎన్ పి డి సి ఎల్ . ఏ ఈ లు, మహేందర్ రెడ్డి, అశోక్ కుమార్ అన్నారు .సోమవారం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో రైతుల భద్రత జాగ్రత్తలు పోస్టర్ ను ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు గుండారం సర్పంచ్ జంగిలి పోచారం తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడిన సమయంలో విద్యుత్ స్తంభాలను ముట్టుకో రాదని పేర్కొన్నారు. బయట వ్యక్తులు అనుమతి లేకుండా ట్రాన్స్ఫార్మర్లకు ఫీజులు వేయరాదని, విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో సర్వీస్ వైర్లు మరియు సరిచేయడం కారణంగా ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని , పేర్కొన్నారు. దండాలుగా కట్టిన జిఐ వైర్లపై తడి బట్టలు వేయరాదని కరెంట్ లైన్ల కింద పందిర్లు వేయరాదని ఫ్లెక్సీలు హోర్డింగులు



జెండా గద్దెలు కట్టరాదని అన్నారు. పంటల రక్షణకు విద్యుత్ వైర్లు ఏర్పాటు చేయరాదని, చేపల వేటకు విద్యుత్ ఉపయోగించకూడదని పేర్కొన్నారు. హార్వెస్టర్లు వెళ్లే సమయంలో విద్యుత్ వైర్లు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే గృహాల్లో కూలర్లు ఆన్ లో ఉన్న సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీరు పోయా కూడదని ఇంటి వైరింగ్ కు తప్పకుండా ఎర్తింగ్ పెట్టుకోవాలని అన్నారు. విద్యుత్ వినియోగదారులు తప్పకుండా సలహాలు సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, లైన్మెన్ కలవైన ఓదెలు, వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ,ఏఎంసీ కార్యదర్శి ఈర్ల సురేందం పాల్గొన్నారు.

## రికార్డ్ అసిస్టెంట్ సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు

రామగిరి ప్రభాతవార్త:

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ, పైఅధికారుల ఆదేశాలను ధిక్కరిస్తున్న కమాన్‌పూర్ తహసీల్దార్ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విధులకు గైర్హాజరు కావడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణించారు. కలెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.చిరంజీవి విధులకు సక్రమంగా హాజరుకాపోవడమే కాకుండా, ఉన్నతాధికారుల ఫోన్ కాల్స్ కు కూడా స్పందించడం లేదు. అతని ప్రవర్తనపై వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను సైతం స్వీకరించకపోవడంతో క్రమశిక్షణారాహిత్యం స్పష్టమైందని పేర్కొన్నారు. దీనిపై కమాన్‌పూర్ తహసీల్దార్ సమర్పించిన నివేదిక ఆధారంగా శాఖాపరమైన విచారణకు కలెక్టర్ ఆదేశించారు. ఏపీ సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ తన ఉత్తర్వుల్లో వెల్లడించారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## పంట మార్పిడితో రైతులకు అధిక దిగుబడి

ఏఎంసి చైర్మన్ వైనాల రాజు



**రామగిరి ప్రభాతవార్త:** పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించవచ్చని కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాలను గుండారం రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు హాజరై మాట్లాడుతూ నేల ప్రాముఖ్యత, నీటి ప్రాముఖ్యత, పర్యావరణం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా కె వి కె రామగిరిఖిల్లా శాస్త్రవేత్త వినోద్ కుమార్ మాట్లాడుతూ భూసార పరిరక్షణ మరియు దాని యొక్క ప్రాముఖ్యత గురించి అదేవిధంగా పంటల మార్పిడి ప్రాముఖ్యతను వివరించడం జరిగింది, మరియు భూసార పరీక్షలు తప్పనిసరిగా రైతు సోదరులు చేసుకోవాలని దాని ద్వారా మాత్రమే ఎరువుల వినియోగం చేయాలని సూచించడం జరిగింది అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ మాట్లాడుతూ నేలలో సేంద్రియ కర్బనం యొక్క ప్రాముఖ్యత ను మరియు దాని పెంపొందించుకునే విధానం గురించి వివరించడం జరిగింది, అదేవిధంగా పంట అవశేషాలను కాల్చివేయకుండా భూమిలో కలియ పెట్టుకోవాలని పచ్చి రొట్ట ఎరువులు పెంచుకోవాలని తెలియజేశారు. గుండారం గ్రామానికి చెందిన గుర్రాల రాజయ్య అనే ఆయిల్ పామ్ రైతును ప్రతి రైతు ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన పామ్ ఆయిల్ పంటలు వేసి లక్షల రూపాయలు ఆర్జించే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు రాజయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గుండారం గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు ,ఎలక్ట్రిసిటీ ఏఈ అశోక్, ఏంసి సెక్రెటరీ ఈర్ల సురేందర్, వ్యవసాయ విస్తరణాధికారి అనూష,మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు, లైన్మెన్ కలవేన ఓదెలు , మరియు రైతులు పాల్గొన్నారు.

## గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలు మెరుగుపరచాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఐడిఓసి కార్యాలయంలో సమీక్ష నిర్వహించినకలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో పిల్లల విభాగానికి సంబంధించిన ఓపీ, ఐపీ సేవలను బలోపేతం చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనంగా పీడియాట్రిక్ వైద్యులను



నియమించుకోవాలని సూచించారు. ఈఎన్టీ వైద్యుడిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన నియమించి ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు త్వరితగతిన ప్రారంభించాల్సిందిగా పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డాక్టర్.కృపాబాయి, డాక్టర్. శిరీష, డాక్టర్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల జెడ్పిహెచ్ఎస్‌లో 100శాతంతో హ్యాట్రిక్

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల జడ్.పి. హెచ్ ఎస్ పాఠశాలలో శ్రీమతి వి.పద్మ ప్రధాన ఉపాధ్యాయుల అధ్యక్షతన 10వ తరగతి విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొన్నారు ఈ విద్యా సంవత్సరం జడ్.పి.హెచ్.ఎస్ లో పదవ తరగతిలో 100శాతం ఉత్తీర్ణత సాధించి గత రెండు సంవత్సరాల నుండి 100శాతం ఉత్తీర్ణత సాధించటంతో హ్యాట్రిక్ విజయం సాధించారు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ప్రథమ స్థానం ముంజాల తరుణ్ 532, ద్వితీయ స్థానం వి అఖిల్, తృతీయ స్థానం ఎం.భాగ్యలక్ష్మి సాధించిన విద్యార్థులను అభినందించారు ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ లో కూడా ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులే జూనియర్ కాలేజీలో మంద సాహితి 953, అక్షిత ఫస్ట్ ఇయర్ 425 మార్కులతో మంచి ప్రతిభను చూపించారు ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ ఇంతకుముందు టెన్త్ విద్యార్థుల వలె మీరు కూడా ఇంటర్మీడియట్లో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని తెలిపారు హెచ్ఎం పద్మ మాట్లాడుతూ సమయాన్ని వృధా చేయకుండా ఇంటర్మీడియట్ లో కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.






## బోయినిపేటలో నీటి వసతి కొరకు ప్రత్యేక చర్యలు

మంథని ప్రభాతవార్త :



వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య నివారణ చర్యల్లో భాగంగా పట్టణంలోని బోయినిపేటలో లక్ష్మి దేవర దేవాలయం వద్ద సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. సోమవారం స్థానిక కౌన్సిలర్ పోతరబోయిన శ్రీలత క్రాంతి వినతి మేరకు ఇక్కడ నీటి సమస్య నివారణ కోసం ట్యాంక్ ను ఏర్పాటు చేసి నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ను కౌన్సిలర్ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, వేసవి కాలములో ప్రజలకు నీటి కొరత లేకుండా నివారణ చర్యలు చెప్పట్టడం జరిగిందన్నారు , అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ది దారునికి అందే విధంగా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు నూకల కమల్, పెంటరి రాజు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు మెరుగైన వరి విత్తనాలు వాడాలి: ఏఓ నవ్య

మంథని రూరల్ ప్రభాతవార్త:



రైతులు నేల పరిరక్షణ సమీకృత ఎరువులు యాజమా న్యంతో పాటు మెరుగైన వరి విత్ నాలను వాడాలని మం థని వ్యవ సాయ శాఖ ఏవో డాక్టర్ దాసరి నవ్య తెలిపారు. సోమ వారం మండలంలోని సురయ్య పల్లి రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారం కార్యక్రమంలో మొదటి రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు నేల నమూనాలు తీసే పద్ధతిని వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త నరేష్, ఎలక్ట్రిసిటీ ఏఈ, హార్టికల్చర్ హెచ్ ఈ ఓ, సర్పంచ్ ఆర్ల నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించండి

-ఎస్సై కొట్టే ప్రసాద్

రామగిరి ప్రభాతవార్త:



అనుమానిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద ఎస్సై కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో వాహనాలను సోమవారం భారీ ఎత్తున వాహనాలను సోదా చేశారు. పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద ఆ దారి వెంట వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. కరీంనగర్ పట్టణంలో ఆదివారం బంగారం దుకాణంలో పెద్ద ఎత్తున దొంగతనం కావడంతో ఆ దారి గుండా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు అడిగి పంపించారు.అనుమానితులను వారి వివరాలు అడిగి వారి యొక్క ఐడెంటి కార్డు గాని ఆధార్ కార్డు వంటి వాటిని ఎస్సై కొట్టే ప్రసాద్ పరిశీలించారు. ఎవరైనా వాహనాల్లో అనుమానితులు ఎదురైతే సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు. ముఖ్యంగా పట్టపగలే చోరీ అవడంతో వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వాహనాల తనిఖీ లో హెడ్ కానిస్టేబుల్ బావన్న సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాషాయం దేశ గౌరవం..కమలం దేశ ప్రతిష్ట

## బాణాసంచా, మిఠాయిలతో కార్యకర్తల సంబరాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

కాషాయం దేశ గౌరవానికి ప్రతీకగా, కమలం దేశ ప్రతిష్టకు నిదర్శనంగా నిలుస్తుందని, బీజేపీ జెండా ప్రజల అజెండాగా మారిందని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి ఉత్సాహభరితంగా హర్షం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నాయకత్వం భారత రక్షణకు, ప్రజల సంక్షేమానికి దిశానిర్దేశం చేస్తోందని ఆమె కొనియాడారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో అఖండ మెజారిటీ సాధించిన నేపథ్యంలో సోమవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సంబరాలతో కళకళలాడింది. బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకుని బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మిఠాయిలు పంచిపెట్టి విజయోత్సవాన్ని ప్రజలతో పంచుకున్నారు. పార్టీ జెండాలు ఎగురవేస్తూ దేశభక్తి నినాదాలతో ప్రాంతం మార్మోగింది. కార్యకర్తల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత ఊపునిచ్చారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ విజయాన్ని ప్రజల విశ్వాసానికి ప్రతీకగా భావిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత సేవాభావంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. దేశ అభివృద్ధి పథంలో బీజేపీ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. సాధించిన విజయాన్ని ప్రజలకే అంకితం చేస్తున్నామని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవం స్థానికంగా రాజకీయ చైతన్యాన్ని పెంచింది. ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద లక్ష్యాలతో బీజేపీ ముందుకు సాగుతుందని చెప్పారు. నాయకత్వంపై ప్రజల నమ్మకం మరింత బలపడిందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభంజనం కొనసాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాండ్ల ధర్మపురి, సులువ లక్ష్మీనారాయణ, తడగొండ నరసయ్య మరియు మండల అధ్యక్షులు ఊరగొండ అవర్ణ గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, పాకాల నరసింహారెడ్డి, వంగ రవి, బియ్యాల మహేందర్, అందె రాజ్ కుమార్ చారి, పెండెం సత్యనారాయణ, గోగుల రమేష్, పరకాల మురళి గౌడ్, రేగొండ సంతోష్, జనగామ సాగర్, అమ్ము రాజు, కందుల సంతోష్ ,వీరబోయిన శ్రీనివాస్, తిప్పని స్వామి ,తిప్పని సురేష్, రాజు, జక్కుల ప్రవీణ్, పల్లాపు సంపూర్ణ, ఏల్తూరి సరిత రాజయ్య ,హనుమాన్ల వెంకటేష్ ,మీస వికాస్, సిలారపు కళ్యాణ్, విజయ్ గౌడ్, జక్కుల పద్మ, ఎల్పూరి గౌరీ శంకర్, సింగారం శ్రీకాంత్, అంకరి భరత్ ,బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

# వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన

ధర్మపురి, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ధర్మపురి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ సాగు పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సాగు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ రైతులకు వివరించారు. మట్టి పరీక్షల ఆవశ్యకత, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడడం, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించడం, పంట మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలు, మార్కెట్ లో డిమాండ్ ఉన్న తన రకం వారి ధాన్యాన్ని పండించడం తదితర అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య, జయంతి వైస్ చైర్మన్ నర్సింహులు, నాగారం గ్రామ సర్పంచ్ చిలుముల లక్ష్మణ్, ఏఈఓ నవ్య, హెచ్ఈఓ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో బాజాపా శ్రేణుల సంబరాలు

ధర్మపురి, ప్రభాతవార్త.



దేశంలోని ఐదు రాష్ట్రాల్లో నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సోమవారం వెలువడగా, మూడు రాష్ట్రాల్లో బిజెపి విజయం సాధించడంతో స్థానిక బిజెపి నాయకులు బాణసంచా పేల్చుతూ, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ దేశ రక్షణతో పాటు, దేశాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, దాంతో ఆయా రాష్ట్రాల ప్రజలు బిజెపిని గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజు భాస్కర్, పిల్లి, బెజ్జారపు లవన్, పోగుల గుండయ్య, బండారు లక్ష్మణ్, పల్లేర్ల సురేందర్, తిరుమందాస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రజక సహకార సంఘం కార్యవర్గం ఎన్నిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



శ్రీరామాంజనేయ రజక సహకార సంఘం నామాపూర్ గ్రామ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లింగంపెల్లి జనర్ధన్, ప్రధానకార్యదర్శిగా లింగంపెల్లి కరుణాకర్, ఉపాధ్యక్షులుగా రాగల్ల రాజయ్య, కోశాధికారిగా రాగల్ల గంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చాతల్ల రాజశేఖర్, కార్యదర్శిగా రాగల్ల సాగర్, ఆర్గనైజింగ్ డైరెక్టర్గా రాగల్ల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిగా రాగల్ల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా లింగంపెల్లి రమేష్ ,రైటర్ గా లింగంపెల్లి అజేయ్ , కార్యవర్గ సభ్యులుగా లింగంపెల్లి పద్మ, రాగల్ల భూదవ్వ, సలహా దారులుగా లింగంపెల్లి తిరుపతి, రాగల్ల గంగాధర్ లను సభ్యులందరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సెలవుల్లో సైతం బడి బాటలో ఎంఈఓ, ఉపాధ్యాయ బృందం

**ఓదెల, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతోంది పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు రావడం ఇందుకు కారణమని ఓదెల ఎంఈఓ వై. రమేష్ తెలిపారు సెలవుల్లో సైతం మండలంలోని కనగర్తి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం దాసరి పద్మ హన్మయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందంతో సెలవుల్లోనూ 'బడి బాట' నిర్వహిస్తూ చేరికలు పెంచేందుకు కృషి చేస్తున్నారు ప్రైవేటు పాఠశాలకు దీటుగా కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు 21 మంది పరీక్షలు రాయగా అందులో 21 మంది ఉత్తీర్ణత సాధించి ఇందులో 13 మంది విద్యార్థులకు 500 లకు పైన మార్కులు సాధించి విజయ దుంబి మోగించారు ప్రభుత్వ పాఠశాలకు ఎంతో గర్వకారణం అని అన్నారు ప్రైవేట్ విద్య వల్ల ఆర్థిక, మానసిక ఒత్తిడి పెరుగుతుందని అవగాహనకల్పిస్తున్నారు. రూ.50 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం, 10 జీపిఏ సాధించిన వారికి రూ.లక్ష బహుమతి వంటి చర్యలు చేపడుతున్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ బడులే ఉత్తమమని ఈ పాఠశాల మరోసారి చాటిందని ఎంఈఓ వై రమేష్ తెలిపారు

# శాస్త్రవేత్తలతో రైతు వారం కార్యక్రమాలు..

## -దిగుబడుల పెంపుపై దృష్టి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారం కార్యక్రమాలు మండలంలో విస్తృతంగా కొనసాగుతున్నాయి. మే 4 నుండి 9 వరకు జరుగుతున్న ఈ కార్యక్రమాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు, కొడిమ్యాల, నల్లగొండ రైతు వేదికల వద్ద రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి రైతులకు నేల ఆరోగ్యం, మట్టి పరీక్షలు, ఎరువుల సమతుల వినియోగం, వరిలో సన్న రకాల సాగు వంటి అంశాలపై వివరించారు. శాస్త్రీయ విధానాలు అనుసరించడం ద్వారా పంటల దిగుబడులను పెంచుకోవచ్చని సూచించారు. పూడూరులో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాలకు చెందిన డా. ఎన్. సంధ్య కిషోర్ సాగు నీటి యాజమాన్యం, పంట మార్పిడి, వరి రకాల ఎంపికపై రైతులకు అవగాహన కల్పించారు. నీటి వినియోగాన్ని సమర్థంగా నిర్వహించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు. మృత్తిక శాస్త్రవేత్త డా. ఎన్. సాయినాథ్ ఎరువుల సరైన వినియోగం, ముఖ్యంగా యూరియా పరిమితి, తెగుళ్లపురుగుల నివారణ, నాణ్యమైన విత్తనాల వినియోగంపై రైతులకు సూచనలు ఇచ్చారు. అధిక ఎరువుల వాడకం వల్ల పర్యావరణానికి, పంటలకు నష్టం కలుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పూడూరు సర్పంచ్ ఎ. మల్లేశం, ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, శ్రీరాములపల్లి సర్పంచ్ కె. స్వప్న, మాజీ ప్రజాప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీహార్ కార్మికుడు మృతి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. హుజూరాబాద్ మండలం మందాడిపల్లి గ్రామ సమీపంలో వేగంగా వచ్చిన కంటైనర్ ఒక ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బీహార్ కు చెందిన రాజు మంజిత్ (18) అనే హమాలీ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. సిరిసిల్లలో హమాలీ పనులు చేసుకునే బీహార్ కూలీలు, తమ స్వగ్రామానికి వెళ్లేందుకు వరంగల్ రైల్వే స్టేషన్ కు బయలుదేరారు. కరీంనగర్ వరకు బస్సులో వచ్చిన వీరు, అక్కడి నుంచి వరంగల్ వెళ్లేందుకు ఒక ఆటోను మాట్లాడుకున్నారు. ఆటో మందాడిపల్లి వద్దకు చేరుకోగానే, వరంగల్ వైపు నుంచి కరీంనగర్ వెళ్తున్న కంటైనర్ అదుపుతప్పి ఆటోను ఢీకొట్టింది. కంటైనర్ ఆపకుండా వెళ్ళిపోయాడు. ఈ ప్రమాద తీవ్రతకు ఆటో పూర్తిగా ధ్వంసమైంది. రాజు మంజిత్ ప్రాణాలు కోల్పోగా, రంజిత్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో నలుగురు కార్మికులకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టారు.

# రైతులకు పంటలపై అవగాహన

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని పెగడపల్లి, నంచర్ల, నందగిరి, ఎల్లపూర్ రైతు వేదికలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రైతులకు పంటలపై అధికారులు అవగాహన కల్పించారు. పెగడపల్లి రైతు వేదిక లో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ రైతులకు నేల ఆరోగ్య యాజమాన్యం, నానో ఎరువుల వినియోగం, యూరియా బుకింగ్ యాప్, సన్న వరి విత్తనాలను ప్రోత్సహించడం, పంట వ్యర్థాలను తగలపెట్టకుండా పొలంలోనే కలియ దున్నాలి అంశాలపై అవగాహన కల్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ అరుణ శ్రీనివాస్ , ఏ ఈఓలు సరోజినీ, రవీందర్, అక్షయ్ ,రజిత , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిషన్ , విజయ భాస్కర్ , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

ధర్మపురి, ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పది పరీక్షల్లో 500 మార్కులకు పైగా మార్కులు సాధించిన మండలంలోని గాదెపెల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు సోమవారం గాదెపెల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సన్మానించారు. మగ్గిడి మోడల్ పాఠశాలలో చదివిన ఐదుగురు విద్యార్థినులైన జంగం ప్రతిభ, అమూల్య, ఐశ్వర్య, విశ్వ శ్రీ, ఎం.అమూల్య లతో పాటు చొప్పదండి గురుకుల పాఠశాలలో చదివిన దీక్షితకు గ్రామ సర్పంచ్ మహేష్ తో పాటు వాడు సభ్యులు సన్మానించి, అభినందించారు.



# ధాన్యం కొనుగోలుపై ఉద్రిక్తత..

- పూడూర్ చౌరస్తాలో రైతుల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు
- సుమారు రెండు గంటల పాటు ధర్నా..
- కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్..
- తరుగు పేరిట 4 కిలోల కోత వద్దు: కొడిమ్యాల రైతులు





**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామంలో ప్రధానన రహదారి పై వరి ధాన్యం కొనుగోలు సమస్యపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడం లేదని ఆరోపిస్తూ రరైతులతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి జాతీయ రహదారిపై బైఠాయించి మహాధర్నా నిర్వహించారు. కొడిమ్యాల మండల రైతుల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లు పాల్గొని రైతులు రోడ్డుపై వడ్లు పోసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. 43 కిలోల బదులు 40 కిలోలకే తూకం వేయాలని డిమాండ్ చేశారు. దాదాపు రెండు గంటల పాటు రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ స్తంభించి, ఐదు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ధర్నా సందర్భంగా మహిళా రైతుల పట్ల పోలీసులు అత్యుత్సాహంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జీవన్ రెడ్డి, రవిశంకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. రైతులు రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి..అంటూ నినాదాలు చేశారు. చివరికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొడిమ్యాల తహసీల్దార్ రైతులకు రాతపూర్వక హామీ ఇచ్చారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి, 40 కిలోల తూకం అమలు చేస్తామని తెలిపారు. దీంతో రైతులు తమ ఆందోళనను విరమించారు. జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర అందించడంలో విఫలమైందని, రైతు వారోత్సవాలు నిర్వహించడం కేవలం ప్రదర్శన మాత్రమేనని విమర్శించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు పెట్టుబడి సాయం, రుణమాఫీ వంటి పథకాలు అమలు అయ్యాయని, ప్రస్తుతం అవి కనిపించడం లేదన్నారు. ధాన్యం సేకరణలో భారీ తగ్గుదల చోటుచేసుకుందని ఆరోపించారు. రవిశంకర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, నెల రోజులుగా ధాన్యం కొనుగోలు జరగక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ప్రతి ఎకరాకు వేల రూపాయల నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించి రైతులకు మద్దతు ధర కల్పించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# భీమన్న సేవలో కరీంనగర్ కలెక్టర్



**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా సోమవారం దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, వేద పండి తులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్‌కు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి మండపంలో కలెక్టర్‌కు స్వామి వారి, అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డూ ప్రసాదం, ఆశీర్వచనం అం దించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:**



ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 19 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

# మున్సిపల్ గాడిలో పడేనా

- అన్ని శాఖల్లో అవినీతి
- 20 రోజుల క్రితం అవినీతి వెలికి తీసిన ఏసీబీ అధికారులు
- పతి శాఖ కీలక పదవుల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు
- రాజీనామా చేసి మళ్లీ ఉద్యోగానికి ప్రయత్నాలు
- కొందరు కమిషనర్లు ఉద్యోగులపై అవినీతి ఆరోపణలు
- అనేకమంది కమిషనర్లు మారిన వైనం
- కొత్త కమిషనర్ కు అనేక సవాళ్లు
- ఇప్పటికైనా మున్సిపల్ పని తీరు మారేనా
- సామాన్యునికి న్యాయం జరిగేనా






**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతి ప్రభుత్వ శాఖలలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా బాధితులు దరఖాస్తులు తెస్తే స్వీకరించి వాటిపై విచారణ జరిపి బాధితులకు తగిన న్యాయం చేయాలని ఆదేశాలున్నప్పటికీ కొన్ని శాఖలలో ప్రభుత్వ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వారిష్టా రాజ్యాంగాన్ని విధులు నిర్వహిస్తూ అనేక అవినీతికి పాల్పడుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. జగిత్యాల జిల్లాలో అనేక ప్రభుత్వ కార్యాలయాలలో అవినీతి అక్రమాలు జరుగుతున్నప్పటికీ కొన్ని కార్యాలయాలలో మాత్రమే వెలుగులోకి వస్తున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మిగతా ప్రభుత్వ కార్యాలయాలలో వయా శాఖల అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కొందరు జిల్లా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు బాధితులు పేర్కొనడం గమనార్హం. అందులో భాగంగానే జగిత్యాల మున్సిపాలిటీలో గత కొన్ని సంవత్సరాలుగా అనేక అవినీతి అక్రమాలు జరుగుతుండగా అనేకమంది కమిషనర్లు బదిలీ కాగా కొందరు కమిషనర్లు, ఉద్యోగులు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, అవినీతి అక్రమాలలో పాలుపంచుకొని కేసులు నమోదు కావడం జైలు పాలు అయిన సంఘటనలు అనేకంగా ఉన్నాయి. కొందరు ఉద్యోగులు అమ్యాన్యాలు పుచ్చుకొని అవినీతికి పాల్పడడం ప్రతి శాఖలో ఇదే తంతు జరగడంతో జగిత్యాల మున్సిపాలిటీ లో మొన్న 20 రోజుల కింద జరిగిన ఏసీబీ దాడులలో ప్రతి శాఖలో రికార్డులు పరిశీలించగా, కంప్యూటర్లలో డాటా పరిశీలించగా ప్రతి శాఖలో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఏసీ అధికారులు తమ రిపోర్టులో పేర్కొని ఉన్నతాధికారులకు అందజేయడం గమనార్హం. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా ఔట్సోర్సింగ్ ఉద్యోగులదే అవినీతి అక్రమాలకు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ శాఖలో , సానిటేషన్ ,టౌన్ ప్లానింగ్ లో ఇంజనీరింగ్ సెక్షన్ లో తోపాటు అన్ని వార్డుల తో పాటు పలు శాఖలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులే విధులు నిర్వహిస్తూ అందులో కీలక పాత్ర పోషిస్తూ వారు చెప్పిందే వేదం ఆడిందే ఆట జరుగుతుందని దీంతో అవినీతి అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కొందరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అవసరం నిమిత్తం రాజీనామాలు చేయగా అనంతరం పైరవీలతో అమ్యమ్యలు ఇచ్చుకొని మళ్లీ మున్సిపల్ లో ఉద్యోగం పొందడానికి తీవ్ర పైరవీలు చేస్తున్నారని పలువురు ఉద్యోగుల పేర్కొనడం గమనార్హం. జగిత్యాల మున్సిపాలిటీలో 50 వార్డులు ఉండగా పట్టణంలోని చివరి వార్డులలో ఎలాంటి అనుమతులు లేకుండానే ప్లాట్లు పెట్టడం పర్మిషన్ తీసుకోకుండానే నూతన గృహాలు నిర్మించడం తోపాటు ఒకవేళ అనుమతులు తీసుకున్న కొందరు ఉద్యోగులు అవినీతికి పాల్పడుతూ ఇంటి నెంబర్లు డబుల్ డబుల్ వేయడం, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి శాఖలో అవినీతి అక్రమాలు జరుగుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. అనేక వార్డులలో ఖాళీ స్థలాలలో ఇల్లు నిర్మిస్తున్నట్లు అనుమతులు చేసుకోవడం ఇంటి నెంబర్లు వేయించుకోవడం, అంతేకాకుండా కొందరు భూ బకాసురులు ఖాళీ స్థలాలను ఎంచుకోవడం నకిలీ డాక్యుమెంట్లు సృష్టించడం మున్సిపల్ ఉద్యోగులను మజ్జిగ చేసుకుని దొంగ ఇంటి నెంబర్లు రిజిస్ట్రేషన్లు , మోటేషన్లు, చేపించడం , ఇంటి పన్నులు కట్టడం ఇలా అనేకంగా జగిత్యాల మున్సిపాలిటీలో జరుగుతున్నాయి. కొన్ని నెలలు సంవత్సరాల తరువాత విషయం తెలిశాక అసలైన భూమి యజమానులు నకిలీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు ఇంటి నెంబర్లు తో పాటు ఇంటి పన్ను కట్టి నారని తెలియడంతో లబోదిబోమంటూ మున్సిపల్ ,రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం రూల్స్ రెగ్యులేషన్ అంటూ అసలైన భూ యజమానులను కార్యాలయాలు చుట్టూ తెంపించుకుంటున్నారు. అలాగే ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకోవడం వారిని నియమించిన కొందరు నాయకులు వారి దగ్గర ఉంచుకొని మరి చెప్పినట్లు వినే విధంగా చేస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలకు కట్టడి చేయడానికి అనేక మార్లు పలువురు ఫిర్యాదులు చేయడంతో అనేకమార్లు పలువురు ఏసీబీ అధికారులు, విజిలెన్స్ అధికారులు ఫిర్యాదులు చేయడంతో అప్రమత్తమైన ఏసీబీ విజిలెన్స్ అధికారులు దాడులు చేయడం తో పాటు మొన్న 20 రోజుల క్రితం ఏసీబీ అధికారులు 5 రోజుల క్రితం విజిలెన్స్ అధికారులు దాడులు చేసి రికార్డులు పరిశీలించి ప్రతి శాఖలో అవినీతి జరిగినట్లు నివేదికలు తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించిన విషయం తెలిసిందే. నూతనంగా వచ్చిన కమిషనర్ తో మున్సిపల్ లో పాలన గాడిలో పడేనా..... జగిత్యాల మున్సిపల్ లో 3 రోజుల క్రితం గ్రూపు వన్ అధికారి సత్య ప్రణవ్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టినారు కాగా నూతన కమిషనర్ తో మున్సిపల్ లో జరుగుతున్న ప్రతి శాఖలో అవినీతి అక్రమల పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కీలక శాఖలలో ఉంటూ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు మున్సిపల్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి , అన్ని శాఖలలో సమన్వయంతో మున్సిపాలిటీని గాడిలో పెట్టడంతో పాటు సామాన్య ప్రజల కు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి దరఖాసుదారుని సమస్యల ను వెను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం చేస్తాం ప్రతి ఒక్కరు బాధ్యత యుతంగా పని చేయాల్సిందే కే సత్య ప్రణవ్ జగిత్యాల మున్సిపల్ కమిషనర్. జగిత్యాల మనసు పార్టీలో గత 20 రోజుల క్రితం ఏసీబీ అధికారులు బాడలు చేసి పలు శాఖలలో అవినీతి అక్రమాలు జరిగినట్లు నా దృష్టికి వచ్చిందని మున్సిపల్ ఉద్యోగులు అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాల్సిందేనని ఎవరైనా అవినీతి అక్రమాలకు పాలు పడితే ప్రభుత్వ పరంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ తమ తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాల్సి ఉంటుందని తమ దృష్టికి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

**కలెక్టర్ సత్యప్రసాద్**

**ధర్మపురి-ప్రభాతవార్త:**



కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ధర్మపురి మండలంలోని జైన, మగ్గిడి,దొంతాపూర్, ఆరెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరపాలని, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా టార్పిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డీఎస్ఓ జితేందర్ రెడ్డి, డిఎం సివిల్ సప్లై జితేందర్ ప్రసాద్, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగా హన సదస్సు

మల్యాల / ప్రభాతవార్త

ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యాన శాఖ అధికారి శ్యాంప్రసాద్, విస్తరణ అధికారి ఎన్.అనిల్ కుమార్ తెలిపారు, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న లాభదాయకమైన వివిధ పంటల సాగు, పంట మార్పిడితో సాగు విధానం, కోతుల బెడద లేకుండా అధిక లాభాలు ఇచ్చే ఆయిల్ ఫ్లా సాగు, కూరగాయల సాగు వంటి ఆధునిక పద్ధతులు తదితర ప్రత్యామ్నాయ పంటలపై ఉద్యాన అధికారులు, సైంటిస్టుల ఆధ్వర్యంలో సలహాలు సూచనలను అందజేయడం జరుగుతుందన్నారు, అంతేకాకుండా రైతులకు ప్రభుత్వ అందజేస్తున్న ప్రోత్సా కాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు, ఈనెల 5న రైతు అవగాహన సదస్సు ధర్మపురి రోడ్డు మార్గంలో గల బిఎల్ ఎన్ (బూసి లక్ష్మీ నారాయణ) గార్డెన్స్ లో ఉదయం 9 గంటల నుండి 12 వరకు జరుగుతుందని, జగిత్యాల అర్బన్, రూరల్, రాయికల్,, బీర్పూర్, సారంగాపూర్, మేడిపల్లి ,మల్యాల, కొడిమ్యాల మండల రైతులు సదస్సుకు హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు,

## మద్దుట్లలో బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో సోమవారం సాయంత్రం సర్పంచ్ సంకుర్తి తిరుపతి ఆధ్వర్యంలో మూడు రాష్ట్రాలలో బిజెపి విజయం సాధించడం పట్ల సంబరాలను నిర్వహించారు, ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు స్థానికులతో కలిసి బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు, గంగర్జాజ, వెంకటేష్, పోతని మహేష్, పరమేష్, సతి వేణి మహేష్, సాయివర్ధన్, నరేందర్, దొమ్మాటి వెంకటేశం, కూసరి మల్లయ్య , ప్రశాంత్, నవీన్, చందు ,మనోహర్ పాల్గొన్నారు,

## అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన పంచాయతీ పాలకవర్గం

చొప్పదండి,ప్రభాతవార్త:

మండలంలోని మంగళంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్ ఎస్ సి లో అత్యుత్తమ మార్కులు సాధించిన 11మంది విద్యార్థిని విద్యార్థులను గ్రామపంచాయతీ పాలకవర్గం సోమవారం పంచాయతీ ఆవరణలో ఘనంగా సన్మానించి సత్కరించారు. విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, రాబోయే విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా చదివి ఉన్నత ఫలితాలు సాధించాలని సంకల్పంతో విద్యార్థులను సన్మానించడం జరిగిందని సర్పంచ్ పెద్దెల్లి శారదసురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏవన్ రెడ్డి, వార్డు సభ్యులు ఒరుగల శేఖర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి, నాయకులు గాండ్ల లక్ష్మణ్, కందుల మల్లయ్య, ఎం దాస్, పెద్దెల్లి అంజయ్య తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సొంతింటి కల సహకారం...

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని ప్రతి ఒక్కరూ సొంత ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రం ద్వారా దాసరి శంతా రాజం దంపతులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపట్టుకొని సోమవారం ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశ వేడుకలు చేపట్టారు. ఈ వేడుకలకు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి నూతన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొని యజమానులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, నాయకులు చేపూరి కృష్ణారెడ్డి, అశోక్, దారిశెట్టి గణేష్, పడాల లచ్చన్న, మామిడి మహేష్, ఇందిరమ్మ ఇంటికి గృహ ప్రవేశం యజమానులు తదితరులు పాల్గొన్నారు

## రైతులతో అధికారుల సమావేశం

మేడిపల్లి, ప్రభాతవార్త :



ప్రజా పాలన ప్రగతి నివేదిక రైతు వారం లోభాగంగా సోమవారం నుండి శనివారం వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో రైతు కార్యక్రమాలు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహెద్ అలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంట కోత దశలో ఉన్న పొలాలను గడ్డి కాల్చవేయకుండా వేసవి దుక్కులు దున్ని భూమిని ,వ్యవసాయాన్ని సంరక్షి ంచుకోవాలని రైతులను కోరారు.వచ్చే ఖరీఫ్ సీజన్లో సన్న వడ్లను పండించి ప్రభుత్వం అందించే క్వింటాలకు 500 రూపాయల బోనస్ ను పొందవచ్చునని తెలిపారు. ఏఎంసీ చైర్మన్ మ్యాదం వినోద్, మేడిపల్లి సర్పంచ్ మకిళిదాసు లు మాట్లాడుతూ రైతులు వచ్చే సీజన్లో సన్నవడ్లు పండించి , తోటలలో ఆయిల్ పామ్ పండించుకుని అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. వెటర్నరీ డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుకు పాడి ఉంటేనే సంపూర్ణత వస్తుంది అని, ప్రతి రైతు పాడి పశువులను పెంచుకుంటూ అధిక లాభం పొందవచ్చని, గడ్డిని కాల్చకుండా పశువుల మేతకు ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, ఏఈఓ లు, సర్పంచ లింబాద్రి, ఉప సర్పంచ్ తోపారపు అర్జున్ మార్గం నర్సారెడ్డి, చేపూరి నాగరాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## నేడు ఎస్సీ కార్పొరేషన్ పథకం ఇంటర్వ్యూలు

భీమారం, ప్రభాతవార్త :



ఎస్సీ కార్పొరేషన్ పథకం 2025-26 కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా భీమారం మండలంలో మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి నీరజ మాట్లాడుతూ భీమారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి ఈ ఇంటర్వ్యూలు ప్రారంభం కానున్నాయని, బ్యాంక్ లింకేజీతో కూడిన యూనిట్లకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికను ఈ ప్రక్రియ ద్వారా పారదర్శకంగా చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాలు, పశుసంవర్ధక, వృత్తి ఆధారిత యూనిట్లకు రుణ సహాయం అందించేందుకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ ఇంటర్వ్యూలకు అయా బ్యాంకుల మేనేజర్లు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీడీఓ సూచించారు. .

## దళిత యువకుడి పై పోలీసుల అమానుషం...!?

కాటారం, మే 4, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం పోలీస్ స్టేషన్‌లో ఒక దళిత యువకుడిపై ఎస్సై, కానిస్టేబుల్ చేతితో విచక్షణారహిత దాడి జరిగిందని బాధితుని సోదరుడు రామిల్ల రాజబాపు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం గ్రామానికి చెందిన రామిళ్ల అంజి అనే యువకుడిని ఈనెల 1వ తేదీ రాత్రి ఒక కేసు విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిచి, బట్టలు విప్పించి తీవ్రంగా కొట్టి, బూతులు తిడుతూ బలవంతంగా కాళ్లు మొక్కించుకుని వెళ్లిపోయేలా హింసించారని బాధితుడి సోదరుడు రాజబాబు ఆరోపించాడు. దెబ్బల తీవ్రత వల్ల అంజి నడవలేని స్థితి ఉండడంతో అతడిని మహాదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, వైద్యులు శరీరంపై లాఠీ దెబ్బలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించినట్లు సమాచారం. ఈ అమానుష ఘటనపై రాజబాబు సోమవారం జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక ఫిర్యాదు చేసి, దాడి చేసిన ఎస్సై, కానిస్టేబుల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

## త్రివేణి సంగమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సైకత లింగ పూజలు

### మర్యాదపూర్వక స్వాగతం పలికిన ఈఓ మహేష్ అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన మహేష్ కుమార్ గౌడ్..

మహాదేవపూర్, మే 4, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ముందుగా కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, సైకత లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ వాయిద్యాలతో దేవస్థానం ఈఓ ఎస్ మహేష్, దేవస్థానం చైర్మన్ అవధాని మోహన్ శర్మ, అర్చకులు వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికారు. స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుభానందాదేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు చేశారు. వారికి అర్చకులు వేద మంత్రోచ్ఛరణలతో ఆశీర్వచనం చేసి పట్టు వస్త్రాలతో సన్మానం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వారి వెంట టీ పిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు, డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణాకర్, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, దేవస్థానం ధర్మకర్తలు గంధసిరి సత్యనారాయణ, సుంకరి సీతయ్య, సీతారాం, కుంభం పద్మ, దొడ్డ అశోక్, మంచినీళ్ల దుర్గయ్య, బీసుల నర్సయ్య, ఉన్నారు.

## ఉపాధి హామీ పనులకు తరలిరండి

### గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు పిలుపు...

మహాముత్తారం, మే 4, ప్రభాతవార్త




మహాముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉపాధి హామీ కూలీలు, ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న పని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కొండగోర్ల బాపు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో తీసుకువచ్చిన నూతన నిబంధనల దృష్ట్యా, గ్రామస్తులందరూ అధిక సంఖ్యలో పనులకు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పథకంలో వచ్చిన కీలక మార్పులను ఆయన వివరించారు. మన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి, గ్రామస్తులందరూ సమష్టిగా ఉపాధి హామీ పనుల్లో పాల్గొనాలని సర్పంచ్ కోరారు.

## బిజెపి గెలుపు పట్ల నాయకుల సంబరాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో బిజెపి విజయం పట్ల సోమవారం రాత్రి హుజురాబాద్ బిజెపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మరోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వానికి, పనితీరుకు నిదర్శనంగా నిలిచాయని అన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో చరిత్ర తిరగరాసే విధంగా విజయం సాధించిందన్నారు. పశ్చిమ బెంగాల్ లో బిజెపి గెలుపు జన సంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీకి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ మండల అధ్యక్షులు తూర్పాటి రాజు, పారుపల్లి కొండల్ రెడ్డి, సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, కౌన్సిలర్ లక్ష్మిదుర్గ, మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ళ వెంకటరెడ్డి, మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం

### -- సర్పంచ్ సంగీత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగం అని, క్రమశిక్షణ, ఆరోగ్యం, జట్టు భావన వంటి విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని రాంపూర్ గ్రామ సర్పంచ్ ముషం సంగీత అన్నారు. సోమవారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో సీనియర్ హాకీ క్రీడాకారుడు, కోచ్ పల్లపు సాంబరాజు ఆధ్వర్యంలో సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంప్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంటుందని, సరైన శిక్షణ, ప్రోత్సాహం లభిస్తే ఆ ప్రతిభ రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగగలదని పేర్కొన్నారు. ఈ హాకీ శిబిరంలో గ్రామానికి చెందిన బాలురు, బాలికలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని, ప్రతిరోజూ ప్రాథమిక నైపుణ్యాలు, ఫిట్‌నెస్ వ్యాయామాలు, ఆట నియమాలు నేర్పిస్తున్నట్లు కోచ్ పల్లపు సాంబరాజు వివరించారు. అనంతరం మాటూరి సారయ్య జ్ఞాపకార్థం ఆయన మనవరాలు అవిజ్ఞ సుహాసిని లు 15 టీషర్ట్స్ క్రీడాకారులకు అందజేశారు. సీనియర్ క్రీడాకారుడు భూసారపు శంకర్ 15 టీ షర్టులను అందించారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, హుజురాబాద్ హాకీ క్లబ్ సెక్రటరి బొడిగ తిరుపతి, హాకీ క్లబ్ ఉపాధ్యక్షుడు భూసారపు శంకర్, పిఈటిలు యేముల రవి కుమార్, సాదుల శ్యాం కుమార్, సీనియర్ క్రీడాకారులు ఎండి. సజ్జు, చౌడమల్ల రాజు, రాజేష్, సాయి కృష్ణ, విక్రమ్, వినయ్, పరబ్రహ్మం, వంశీ, బబ్బి, ఉప సర్పంచ్ శివాజీ, వార్డ్ మెంబర్ ఆలకుంట రాజు తదితరులు పాల్గొన్నారు.



## గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

గోమాత సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, గోమాతకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలలో విశిష్ట స్థానం ఉందని, గోమాతను పవిత్రంగా భావించే సంప్రదాయం భారతదేశంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతుందని గోమాత సంరక్షణ అభిమానులు అన్నారు. సోమవారం హుజురా



బాద్ మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ సాయి కృష్ణకు గో సంరక్షణ గురించి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో గోమాతను ఒక తల్లిగా భావిస్తారని, పూజిస్తారని, అలాంటి గోమాతలను అక్రమ రవాణాల నుండి పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. గోమాత రక్షణకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని, గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని, పశువులకు సరైన సంరక్షణ కల్పించాలని అన్నారు. గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని అన్నారు. గోవధలు పూర్తిగా నిషేధించేలా చట్టాలు అమలు చేయాలని, గోమాత సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. గోశాలల అభివృద్ధి, నిరాశ్రయ గోవులను సంరక్షించడం, పశువుల వర్ధక రంగానికి ప్రోత్సాహం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. గోరక్ష అనేది కేవలం ఒక సంస్థ బాధ్యత కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని, గ్రామస్తులు, యువత, సేవా సంస్థలు కలిపి గోమాత సంరక్షణ కృషి చేయాలని కోరారు. గోమాత ద్వారా వ్యవసాయానికి, పర్యావరణానికి కలిగే ప్రయోజనాలను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో గో సంరక్షణ అభిమానులు, సామాజిక సేవ కార్యకర్తలు గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, గంగిశెట్టి రాజు, అంకటి వాసు, నరాల రాజశేఖర్, క్యాస వెంకటేష్, కొలిపాక వెంకటేష్, యాట రాజేష్ పాల్గొన్నారు.

## కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం ను సందర్శించిన బిషప్

**ఫాదర్ వినయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం**

**క్రైస్తవ సోదరులు శాంతి సమాధానంతో జీవించాలి**

**బిషప్ సగిలి ప్రకాష్ పిలుపు**

**బిషప్ ను ఘనంగా సన్మానించిన క్రైస్తవ సోదరులు**

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం ను ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ సందర్శించారు.దేవుని పరిచర్యలో భాగంగా దేవాలయాన్ని సందర్శిం చారు. ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవ సోదరు లకు క్రీస్తు సందేశాన్ని ఇచ్చారు.శాంతి, సమాధానం, ప్రేమ అనురాగాలతో ఆదర్శవంతమైన జీవనాన్ని సాగించాలని కోరారు.సత్ప్ర వర్తనతో మెలగాలని అన్నారు.తొలుత కొత్త లింగాల విచారణ గురువులు రెవ.రెండ్. వినయ్ జోసెఫ్ ఆధ్వర్యంలో బిషప్ కు క్రైస్తవ సోదరులు సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు.ఘనంగా సన్మానించారు.విశ్వాసులు ప్రదర్శించిన కోలాట ప్రదర్శన అందరినీ ఎంతగానో అలరించి ది.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు అయ్యన్న,సులోచన, క్రైస్తవ సోదరులు,విశ్వా సులు పాల్గొన్నారు.

## జర్పల కీమ్యా భౌతిక కాయానికి నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ఫతే మహమ్మద్, మహేంద్ర కుమార్

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన జర్పల కీమ్యా నాయక్ అనారోగ్య కారణాలతో మృతి చెందారు.ఆయన భౌతికకాయంపై మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఎస్.కె ఫతే మహమ్మద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,తోటకూరి శివయ్య, గుజ్జర్లపూడి రాంబాబు, ధనియాకుల హనుమంతరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.కీమ్యా నాయక మృతి తీరని లోటు అని అన్నారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,ఇంటి యజమానిని కోల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని విచారం ను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కొర్ర గోపి,సిపిఎం పార్టీ నాయకులు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను, వింజం నాగభూషణం, కృష్ణమూర్తి,అజ్మీర పాప్యా నాయక్, కాంగ్రెస్ నాయకులు సూదనపు కోటయ్య,మాజీ సర్పంచ్ జరపల రామారావు, జర్పల భాస్కర్,ఎ, తదితరులు పా ల్గొన్నారు.

## రైతులు ఎవ్వరూ నిరాశ చెందవద్దు..

### కూసుమంచి తహసీల్దార్ డి సైదులు

కూసుమంచి, మే 4 (ప్రభాతవార్త) :

గత రాత్రి కురిసిన అకాల వర్షాల దృష్ట్యా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కూసుమంచి తహసీల్దార్ సైదులు, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ట్రాక్టర్ల ద్వారా కాటా వేసిన మొక్కజొన్నను చేగొమ్మ గోడౌన్ కు తరలించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని తెలియజేశారు. కావున రైతులు ఎవరు అధైర్య పడొద్దని సూచించారు. ట్రాక్టర్ల ద్వారా రవాణాను అనుమతించినందున త్వరితగతిన కొనుగోలు జరుగుతుందని ట్రాక్టర్లు అందుబాటులో ఉన్న రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం చేగొమ్మ లోని గోదాము నందు దిగుమతికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జానీబాబా, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాము, రైతులు పాల్గొన్నారు.

## పంట వేసే ముందు మట్టి పరీక్ష తప్పనిసరి:

### వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి

తిరుమలయపాలెం, మే 04(ప్రభాత వార్త)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని రైతు వేదికల్లో సోమవారం నుండి "రైతు వారోత్సవం" కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగనుంది. తిరుమలయపాలెం రైతు



వేదికలో జరిగిన మొదటి రోజు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగిరెడ్డి సీతారాం రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పంట వేసే ముందు మట్టి పరీక్ష చేయించుకోవడం తప్పనిసరి అని, దీనివల్ల తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రతి రైతు తమ పొలంలో మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని, పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను సరైన మోతాదులో వాడుకోవాలని తెలిపారు. మట్టి పరీక్ష ద్వారా భూమిలోని స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు, సేంద్రియ కర్బన శాతం, పీహెచ్ విలువ, ఈసీ వంటి అంశాలు తెలుస్తాయని వివరించారు. దీనివల్ల ఏ పంటలు వేస్తే లాభదాయకంగా ఉంటుందో నిర్ణయించుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సీతారాం రెడ్డి రైతులకు మట్టి నమూనాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించి చూపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ సుజాత, పంచాయతీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మండల తెలుగు యువత అధ్యక్షుడు మృతి..

టేకులపల్లి మే 4 ప్రభాత వార్త :

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తెలుగు యువత మండలాధ్యక్షుడు మృతి చెందాడు..స్థానికుల కథనం ప్రకారం.. టేకుపల్లి చెందిన రాయల రాజేష్ (29) స్థానికంగా హోల్సేల్ దుకాణం నిర్వహిస్తూ, తెలుగుదేశం అనుబంధ తెలుగు యువత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. మే 1న బైక్ లో పెట్రోల్ కొట్టించుకునేందుకు రాజేశ్, అతని షాప్ లో పనిచేసే శ్యామ్ తో కలిసి బంకు కు వెళ్తున్న క్రమంలో ఒక్కసారిగా అకస్మాత్తుగా రోడ్డుపైకి గేదె రావడంతో గేదెను ఢీ కొని ఇరువురు బైక్ బైక్ మీద నుంచి కింద పడ్డారు. ఈ ఘటనలో రాజేష్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. శ్యామ్ కు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన రాజేష్ , శ్యామ్ ను 108 లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ఖమ్మం తరలించారు. పరిస్థితి విషమించడంతో రాజేష్ సోమవారం ఉదయం మృతి చెందాడు.

# ఘనంగా చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని చాణక్య డిగ్రీ కళాశాల వార్షికోత్సవ వేడుకలు




సోమవారం స్థానిక వినాయక గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాణక్య డిగ్రీ కళాశాల కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులు తరగతి గదికే పరిమితం కాకుండా సాంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బెట విజయ రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్,శ్రీనివాస్,విజేందర్ రెడ్డి, చిరంజీవి,శివ,కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ ,అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులను సస్పెండ్ చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇటీవల జమ్మికుంట పట్టణంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కొంతమంది వ్యక్తులు పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి పార్టీకి ద్రోహం చేసినందుకు పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు సస్పెండ్ చేసినట్లు



కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసిసి అధ్యక్షులు, చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో గత మున్సిపల్ ఎన్నికలలో కొంతమంది కోవర్టులను పార్టీ గుర్తించి పార్టీ నుండి తొలగించాలని నిర్ణయించారు. అందులో భాగంగా పట్టణంలోని 27వ వార్డులో ఉన్నటువంటి వ్యక్తి పార్టీలో మరుకైన వ్యక్తిగా పార్టీ నాయకులను నమ్మిస్తూ ఎలక్షన్ టైంలో పూర్తిస్థాయిలో వ్యతిరేకంగా పనిచేస్తూ పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తి దొడ్డే నవీన్, అదేవిధంగా 17వ వార్డులో కల్లేపల్లి వినోద్ అనే వ్యక్తులను పార్టీ నుండి తొలగించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటినుండి వీరికి పార్టీతో ఎలాంటి సంబంధాలు ఇకముందు ఉండవని అన్నారు. ఇంకా కొంతమంది వెలుగులోకి రానివారు ఉన్నారని వారు వారి పద్ధతులు మార్చుకోకపోతే వారికి కూడా పార్టీ నుండి వేటు తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఒకవేళ ఎవరికైనా పార్టీ నచ్చకపోతే స్వచ్ఛందంగా వారే బయటికి వెళ్లి పోవాలని ఆయన సూచించారు.

# అమ్మవారి సేవలో వంగపల్లి సర్పంచ్ నకిర్త రాజు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం మంగపల్లి గ్రామ సర్పంచ్ నకిర్త రాజు సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కోసం వంగపల్లి గౌడ సంఘానికి రూ.50,116 విరాళంగా అందించారు. విరాళాన్ని



స్వీకరించిన గౌడ సంఘం అధ్యక్షులు, కుల పెద్దలు సర్పంచ్ నకిర్త రాజు కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షి ంచారు. సర్పంచ్ కుటుంబానికి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నకిర్త రాజు మాట్లాడుతూ, "గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి చల్లని చూపు మనందరిపై ఉండాలి. గ్రామంలో సుఖసంతోషాలు, పాడిపంటలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నాను. కుల సంఘం బలోపేతానికి, ఆలయ అభివృద్ధికి మా వంతుగా ఈ చిన్న సాయం చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఆలయానికి, గౌడ సంఘానికి అండగా ఉంటాను. అమ్మవారి దయతో గ్రామం మరింత అభివృద్ధి చెందాలి" అని అన్నారు. కుల పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు..

## శోభాయాత్రకు ఏసీపీ మాధవికి ఆహ్వానం,

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా మే 5, మంగళవారం సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న హనుమాన్ శోభాయాత్రకు హుజురాబాద్ ఏసీపీ మాధవిని, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లను ఆహ్వానించారు. సోమవారం ఈ సందర్భంగా సమితి ప్రతినిధులు ఏసీపీ మాధవి, చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిసి శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా శోభాయాత్రను మరింత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర సాగనుంది. శోభాయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశముండడంతో భద్రతా చర్యలు కూడా కట్టుదిట్టంగా చేపట్టాలని నిర్వాహకులు భావిస్తున్నారు. యువత, భక్తులు, మహిళలు, పిల్లలు భారీగా పాల్గొని హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి రాజకుమార్, బచ్చు శివకుమార్, పొనగంటి రవీందర్, సంపెల్లి సంపత్ రావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్స్ జోరు

## -- 360 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచారు. సోమవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన " సక్సెస్ హడిల్ " కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ వివిధ విభాగాలకు చెందిన సుమారు 360 మంది చివరి ఏడాది విద్యార్థులు ప్రముఖ




బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు సాధించినట్లు వెల్లడించారు. టీసీఎస్, ఇన్ఫోసిస్, టాటా ఎలక్ట్రానిక్స్, డెలాయిట్, బ్రెయిన్‌విజన్, ఏపీటీ ఆన్‌లైన్ వంటి దిగ్గజ సంస్థలు విద్యార్థులను ఎంపిక చేసుకున్నాయి. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కళాశాల ట్రెజరర్ వి. ఇంద్రనీల్ సూచించారు. మూడవ సంవత్సరం నుండే విద్యార్థులకు శిక్షణ ప్రారంభిస్తామని ప్లేస్‌మెంట్ అధికారిణి డాక్టర్ కె. విజయలక్ష్మి తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, మ్యాథమెటికల్ ఎబిలిటీ, కోడింగ్ వంటి అంశాల్లో నిపుణుల ద్వారా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కోర్సు పూర్తి కాకముందే చేతికి ఉద్యోగ పత్రాలు అందడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. తమ విజయానికి సహకరించిన శిక్షణ, ప్లేస్‌మెంట్ విభాగానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలో ప్లేస్‌మెంట్ కో ఆర్డినేటర్లు రఘు, సృజన, అభిషేకర్ రెడ్డి, మనోజ్, సుభద్ర, వంశీ, బాలభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత పై రైతులకు అవగాహన

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ట్రాన్స్ కో డిఈ ఎస్. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపు రైతు వేదికలో రైతులకు విద్యుత్ భద్రతా అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ




విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా నియమాలు, సరైన విధానాల గురించి విస్తృతంగా వివరించారు. ముఖ్యంగా లైన్ క్లియరెన్స్, పర్మిట్ టు వర్క్, వ్యక్తిగత రక్షణ పరికరాల వినియోగం, సరైన ఎర్తింగ్, ఫీడర్ ఐసోలేషన్ వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు అందించారు. వినియోగదారులకు ఇంటి వైరింగ్ సురక్షితంగా ఉండేలా చూసుకోవడం, తడి చేతులతో విద్యుత్ పరికరాలను తాకకపోవడం, కిందకు వాలిన తీగలకు దగ్గరగా వెళ్లకపోవడం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ఈ. శ్రీనివాస్, ఓ అండ్ ఎం సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

# జనాభా గణన - 2027 ఎన్యుమరేటర్ల శిక్షణ పూర్తి

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జనాభా గణన 2027లో భాగంగా జనాభా గణన నిర్వహించే ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఇచ్చిన శిక్షణ శిబిరం సోమవారం పూర్తి అయింది. ఈ శిక్షణ శిబిరాన్ని ఈనెల 2న ప్రారంభించి సోమవారం ముగించారు. ఈ సందర్భంగా జనగణన అధికారి, గణాంక అధికారి కిషన్ రావు ట్రైనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించి, ట్రైనింగ్ తీసుకుంటున్న ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు తగు సలహాలు, సూచనలు అందించారు.



ఈ కార్యక్రమంలో కమిషనర్ ముసాబ్ అహ్మద్ సయ్యద్, కార్యాలయ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ నాయిని అశ్వినీ గాంధీ, ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, సేంద్రీయ సాగు పంటలు వేయాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

రైతులు పంట మార్పిడి విధానాన్ని పాటించాలని, దీని ద్వారా నేల సారవంతత పెరుగుతుందని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు డా హరికృష్ణ, డా కె మదన్ మోహన్ రెడ్డి సూచించారు. యూరియా వినియోగం, సేంద్రీయ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు సోమవారం రోజున అవగాహన కల్పించారు. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో రైతులకు వివిధ పంటల సాగు పద్ధతులు, నేల ఆరోగ్యం మెరుగుపరచడం, సేంద్రీయ ఎరువుల వినియోగం వంటి అంశాలపై వివరించారు. రైతులు నిరంతరం ఒకే పంట వేయడం వల్ల నేలలో పోషకాలు తగ్గిపోతాయని, పంట మార్పిడి ద్వారా ఆ లోటును భర్తీ చేయవచ్చని తెలిపారు. పంటల ఎంపికలో స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, హుస్నాబాద్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులు, ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించి సేంద్రీయ పద్ధతిలో పంటలను పండించాలని కోరారు. ముల్కనూర్ సర్పంచ్ సాంబారి భారతమ్మ కొమురయ్య మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేస్తూ అధిక లాభాలు పొందాలని సూచించారు. తదనంతరం ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. రైతులకు పంటల మార్పిడి విధానం వల్ల లభించే లాభాలను వివరించారు. అదనంగా, పంటల సాగులో ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. అలాగే మార్కెట్ లో డిమాండ్ ఉన్న వరి రకాలు వేయాలని రైతులకు సూచించారు. అనంతరం ప్రజాపాలన ఉత్సవాలలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో సాయిల్ హెల్త్ కార్డ్ లను రైతులకు అందజేశారు. అలాగే మండల వ్యవసాయ అధికారి టీ పున్నం చందర్ మట్టి నమూనా సేకరణ విధానాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పి వెంకటేష్, విత్తన ధృవీకరణ అధికారి పి నవీన్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రణయ్, రైతులు పాల్గొన్నారు.



# తైక్వాండో వేసవి కాల శిక్షణ శిబిరం

ప్రారంభించిన సర్పంచ్ నాంపల్లి

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యోజన క్రీడా శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో తైక్వాండో వేసవి శిక్షణ శిబిరాన్ని తేలుకుంట గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ తైక్వాండో విద్య నేర్చుకోవడం వలన శరీరక దారుఢ్యం,ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు,అంతేకాకుండా తైక్వాండో క్రీడ సర్టిఫికెట్ ద్వారా ఉన్నత చదువులకు,ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో 2 శాతం రిజర్వేషన్ పొందవచ్చునని అన్నారు.అలాగే ఈ యొక్క వేసవి శిక్షణ శిబిరాన్ని తేలుకుంట గ్రామంలో నిర్వహిస్తున్నందుకు జిల్లా యువజన క్రీడా శాఖ పెద్దపల్లి కి ధన్యవాదాలు తెలుపుకుంటూ తైక్వాండో కోచ్ నేవూరు సతీష్ కుమార్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రవీందర్,జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి పిఈటి దాసరి రమేష్,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తింపు కార్డులతోనే కార్మికులకు రక్షణ

జడ్జి దుర్గం గణేశ్..

మేడే వారోత్సవాల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:




కార్మికులు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు పొందితేనే వివిధ సంక్షేమ పథకాల లబ్ధి పొందగలరని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ తెలిపారు.మేడే వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు సహా అన్ని వర్గాల కార్మికులు తమకు సంబంధించిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే ఇన్సూరెన్స్ సౌకర్యాలు,ఇతర సంక్షేమ పథకాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని వివరించారు.సదస్సులో పాల్గొన్న న్యాయవాదులు కార్మిక చట్టాల ప్రాముఖ్యత, వాటి వినియోగం ద్వారా పొందే ప్రయోజనాలపై వివరించారు. అనంతరం సీనియర్ కార్మికుడిని జడ్జి గణేశ్ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు పబ్బతి లక్ష్మీ ్రకాంతారెడ్డి, టీకే సత్యనారాయణ, కోడం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్, వడ్లకొండ రవికిరణ్, వేముల స్నేహ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ ఎన్యూమరేషన్‌పై ప్రాక్టికల్ శిక్షణ

పూడూరులో జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రెండవ బ్యాచ్ శిక్షణ

యాప్ వినియోగంపై ఎన్యూమరేటర్లకు సమగ్ర మార్గదర్శనం..

కొడిమ్యాల, ప్రభాతవార్త:



సెన్సస్ 2027 కార్యక్రమంలో భాగంగా బ్యాచ్-2 శిక్షణలో రెండవ రోజు కార్యక్రమం జెడ్పీహెచ్ఎస్ పూడూరులో నిర్వహించారు. ఈ శిక్షణలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రాక్టికల్ మరియు డెమో ఆధారిత తర్ఫీదు అందించారు. శిక్షణలో భాగంగా మొబైల్ యాప్ వినియోగం, గృహాల వివరాల నమోదు ప్రక్రియ, రియల్ టైమ్ డేటా ఎంట్రీ విధానం, అలాగే సాంకేతిక సమస్యలను పరిష్కరించే పద్ధతులపై విపులంగా అవగాహన కల్పించారు. పాల్గొన్న అధికారులు యాప్ వినియోగంపై తమ సందేహాలను నివృత్తి చేసుకుంటూ శిక్షణను సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఛార్జ్ అధికారి మాట్లాడుతూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, ఖచ్చితమైన మరియు నాణ్యమైన డేటా సేకరణతో సెన్సస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

# నగలు దోపిడి ఘటన చాలా బాధాకరం

దావ వసంత సురేష్

రాయికల్ ప్రభాతవార్త :



వ్యాపారస్తులు రాష్టానికి పెద్ద మొత్తంలో టాక్స్ లు కడుతున్న వారికి కనీస రక్షణ లేకుండా పోయింది అని అన్నారు.రాష్టంలో హోమ్ శాఖ రేవంత్ రెడ్డి దగ్గరే పెట్టుకొని కూడా శాంతి భద్రతలు కరువు అయిందని,ఇలాంటి ఘటనల వల్ల రాష్టంలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామిక వెత్తలు ఎవరు ముందుకు వస్తారు అని అన్నారు.కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్ కు చెందిన కేంద్ర హోమ్ సహాయక మంత్రి ఇల్లాక లో జరిగిన ఘటనలో ఇప్పటి వరకు దుండగులను పట్టుకోకపోడం వారి అసమర్థ తెలుస్తుందని అన్నారు.గత బీఆర్ఎస్ హయాంలో ప్రజలు భయం లేకుండా స్వేచ్ఛగా ఉండేవారు కానీ ఇప్పుడు రౌడీలు, దొంగలు స్వచ్ఛగా గన్ లతో స్వేచ్ఛగా భయం లేకుండా అంటే మాస్క్ లు కూడా ధరించలేని స్వేచ్ఛను రౌడీలకు కల్పించింది ఈ ప్రభుత్వం, నాడు నయీమ్ వంటి రౌడీ షిట్టర్ లను అంతం చేశారని అన్నారు.ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని శాంతి భద్రతలు మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు.

# గులాబీ బంతి పంటలు పండించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చు

పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ కుమార్

**రామగిరి ప్రభాతవార్త** ఉద్యానవన పంటలైన బంతి, గులాబీ లాంటి పంటలు సాగు చేసి పండించడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చు అని పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రణీత్ కుమార్ అన్నారు. సోమవారం రామగిరి మండలంరత్నాపూర్ రైతు వేదికలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రైతు వారం కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా ఉద్యానవన పాలిటెక్నిక్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ రైతులు వరితో పాటు ఇతర పంటలైన ఆయిల్ ఫామ్ మరియు ఉద్యానవన పంటలైన బంతి గులాబీ లాంటి పంటలు పండించడం వల్ల అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు .ప్రస్తుతం ఆయిల్ ఫామ్ ఒక టన్నుకు 23000 రూపాయలు వరకు వస్తుందని,కాబట్టి రైతులు ఇతర పంటల వైపు ముందుకు రావాలని సూచించారు. మంథని సహాయ వ్యవసాయ సంచాలకురాలు అంజని మాట్లాడుతూ రైతులు ఆరోగ్యంగా ఉండడానికి మొత్తం విస్తీర్ణంలో కొంత విస్తీర్ణం సేంద్రియ వ్యవసాయం చేయాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా వచ్చిన పంటను తీసుకోవడం ద్వారా ఎలాంటి జబ్బులు దరిచేరవని తెలిపారు. జీవామృతం ఘనజీవామృతం గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ మాట్లాడుతూ రైతులు వారి పొలాల్లో మట్టి నమూనాల ఆధారంగా ఎరువులు వాడడం ద్వారా ఖర్చు తగ్గడమే కాక దిగుబడి పెరుగుతుందని తెలిపారు. మట్టి నమూనా తీసే విధానం గురించి వివరించారు. నానో ఫెర్టిలైజర్స్ అయినా నానో యూరియా, నానో పొటాష్ గురించి అవగాహన కల్పించారు.వానాకాలంలో రైతులు సాగు చేయాల్సిన వరిలో సన్నపు రకాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు తాము పండించిన పంటలు ముఖ్యంగా పండ్లు కూరగాయలు వంటి సాగుచేసిన పంటలపై కోతులు దాడి చేసి పంటలనునాశనం చేస్తున్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పల్లె ప్రతిమ పివి రావు, రేండ్ల శారద కుమారస్వామి, ఏఈవోలు అరవింద్, నవీన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా కలవేన శ్రీకాంత్

రామగిరి ప్రభాతవార్త



పెద్దపల్లి జిల్లా ఆర్ ఆర్ గార్డెన్‌లో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ సందర్భంగా నూతన పాలకవర్గ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా రామగిరి మండలం రాజాపూర్ గ్రామ ఉప సర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజు ను ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొడ్డ బాపు, తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచ్ ల కార్యదర్శి కటకం స్వప్న , పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు తలారి స్వప్న సాగర్ రాష్ట్ర కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నా ఎన్నికకు సహకరించిన రామగిరి మండల ఉపసర్పంచ్‌లందరికీ అలాగే రాజాపూర్ గ్రామ ప్రజలకి,వార్డు సభ్యుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.మీ అందరి ఆశీస్సులు, సహకారంతో ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుంటాననీ అన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యాసంగి ధాన్యం కొనుగోలు చేపట్టాలి

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని లిరాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలి అధికారులను ఆదేశించారు. సోమవారం లిహైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రవాణా శాఖ కమిషనర్ ఇలంబర్తిలి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులతో కలిసి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూలి రాష్ట్రంలో అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోలు కేంద్రాలలో తగిన రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. టార్పాలిన్ కవర్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, రైతులు తమ ధాన్యాన్ని ఎత్తైన ప్రదేశాల్లో నిల్వ చేసుకోవాలని సూచించారు. గాలులకు కవర్లు ఎగిరిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను రైతులకు వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, షామియానాలు, ఓఆరఎస్ ప్యాకెట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని, మాయిశ్చర్ యంత్రాలు, ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. హమాలీలు, వాహనాల కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ, మండల స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షి ంచాలని, మే నెల చివరికల్లా 80 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రేమ యంత్రాలు , ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచుతున్నామని, ప్రతి కేంద్రానికి అవసరమైన టార్పాలిన్ కవర్లు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఎండ తీవ్రత దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. హమాలీలు, వాహనాల కొరత లేకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని, ఎక్కడా జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమన్వయంతో పని చేసి యాసంగి ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి కాళిందిని, జిల్లా సహకార శాఖ అధికారి శ్రీమాల, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రవీణ్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ అధికారులు శ్రీనాథ్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

